దనలోన నెలమిని దరిఁజేరియున్నముత్యాలెల్లఁ దెలిచాయ పూలుగాఁగ
గొప్పలైవెన్నెల కుప్పలోయననొప్పు బలితంపు నురుగులు పండ్లుగాఁగఁ
జాలుకొనుతెల్ల రంగునఁ జాగమువను । జెలువుమీఱుచువేలుపుఁజెట్టువోలెఁ
బరఁగిరొంతయునుప్పొంగుపాఁకడలిఁ । జేరిపలుమాఱుమదిసంతసిలుచునందు.

సీ. జగములుగలిగింపఁజాలునల్వఁబుట్టనిమ్మైనపొక్కిలి తమ్మివానిఁ
దాలుకారు మొగులుపైనలముమించన మేనఁగడునొప్పుపసిఁడిపచ్చడమువానిఁ
గలిమిదిచేరినక్కలికితోఁబుట్టిన కెంపునక్కునఁదాల్చుసొంపువానిఁ
గొలువవచ్చినప్రొద్దు నెలయునాఁజేదోయిఁజుట్టలు జెందంబు సొగయువాని
నాలిఁగన్నయ్యఁదనయంపకోలముల్కఁ । గట్టికడన్నాంచిమించిన కడిమివానిఁ
బ్రాఁతచదువుఁతుదలనేర్పడుచునొప్పు। నతకగలవానిఁదమపారినదఁచువాని.

చ. చిలువలతేనికైయనెడు సెజ్జనుమించిన మంచుఁగొండపై
వలిఁబొలుపొందు కార్మొగులునాఁదగుచామనమేనినిద్దపుం
జెలువున మీఱుకుందనపుఁజేలమెఱుంగున నొప్పువెన్నునిం
గలుముల బానగేస్తుఁగని కన్నుల నీరొలుకంగ మ్రొక్కుచు౯.

వ. పలుదైవంబులం బూజలొసఁగి పగలుమిగుల నాఁగిలి పొగులుచు నెంతోగుకాలుపడఁ
వేలుపులిట్లని.

ఉ. కంటికిఁ ఱెప్పచందమునఁ గ్రాఁగొని యెల్లప్రపంచ నిత్యమా
ర్గ్య టివిం ధారకు మీరు మదిరాప్తులఁ గింకరరాక్షసులఁటయుఁ
మంటకు వెయిదుచోటు మతిమాకునఁ గల్గినాఁ చూచి మాసిరన్
గొంటకయుండఁగాఁవు మఱిఁగిలోకనుల ప్రేమంచి మమ్ము నందఱన్.

సీ. తనిసిపూఁకటిచెల్లకును చెల్లగిల్లఁ గాఁచుకొను క్రమాఁకులు సేఁచుచుఁ గఁద్రోఁచి
వాదవాకలఁ గెంపు మేడవెల్ల తఁటాల మొదలివట్లగలంగఁ జదియఁ బాఁచి
యంగళ్ల తాన్న వెఱుంగి రాకుండంగ బంగారుదోవలరంగుఁ గేలిచి
నెలతాలఁ దీరిన యలమాళిగలలోని మేలిముచ్చులు క్రీలఁ గూలనూకి
యంతఁ బోవక సోఁకుమానంతు తీచి । కొలువ జేజేలరాయనికొలువు మీఁద
నైజయంతంబు ప్రథమి పైత్రాలఁ ద్రొబ్బి । మ గ్గువ గ్గుగనతని యేనుఁగులు వేసి.

సీ. ఉలుపచాలవటంచు నలుగువేలుపు తేనివంటగాదని యగ్గినంటఁగట్టుఁ
బాలసూదేఁడని పేఁడిపెలుఁగు పట్టినిగొట్టుఁగని కొల్వఁడనుచు రక్కసునిఁ ద్రాంచు.
నీళ్ళవల్లఁడటంచు నీటితేనఁగలంచుఁ గడు వీచితనిగాలి గాసిఁ బెట్టు
నదలించుఁగాను కక్కైపైఁడిరాయనిఁ గదకొత్తి ముక్కంటి జడలఁ బెలుకు
పరగవరుణుడుఁ బనులకచ్చరలఁ బనుచు। నేమి చెప్పను మయ్యమాయిడుమపాటు
తలఁచుకొన్నను గుండియల్ తల్లడిల్లు । జెయ్యుదుఁ కనైనఁ బ్రోవ నెంచెత్తగిండి.

వ. అనివగచి పలుకువేలుపులమాటలాలించి వారికి వెన్నుండిట్లనిరెు.

చ. వెలితకుఁడయ్య రక్కసుఁడు వేమఱుఁ బెట్టిన బాము లెల్లనే
నెఱుఁగనె వానికిన్నలువ యిచ్చినమాట దలంచి దానికిన్
దఱియగునంతకున్ మదినిఁ జాలితి నిప్పుడు వేగఁ దీర్తు నే
మఱుఁ జనుఁడన్న వారు వగమానుచు వచ్చిరి వెంకపట్లకున్.

గీ. అంతఁ బ్రొద్దుకాలంబున నలరుమేటి । దశరథుఁడు పెండ్లియాడ్యెను దగిన సొంపు
మెఱయఁ గౌసల్య కైక సుమిత్రయనఁగ । నాల సిరియొప్పదొమువ్వురుతలిరుఁబోండ్ల

వ. అంత.

గీ. తమ్మిపొక్కిటి వేలుపు దశరథునకు । నలరు కౌసల్యకును రాముఁడన దొఁబుట్టెఁ
గైకభరతుఁ సుమిత్రలక్ష్మణునిఁ జాలఁ । గరిమిమించిన శత్రుఘ్నుఁ గాంచిరలరి.

సీ. ఎలమినప్పువ్వుఁబోండ్లకు నిట్లుగలిగి
రాముఁడన లక్ష్మణుండన రమణిభరతుఁ

దనఁగ శత్రుఘ్నుఁ డనఁగ. నెయ్యము నమెఱసి
బిడ్డబిడ్డలు కవగూడి యెనసిరెప్పుడు.

వ. ఇట్లుగూర్చి కందుపొందెఱుంగని విదియ చందురుని యందంబున నానాటికి
నీటుగలిగి పెరుగుచు.

క. నెలప్రాఁ దాలుపుపగిదిన్ । విలునేర్పున సాటిలేక వెలయుకొమరులన్
లలిఁ జూచిపొంగుదశరథు । కొలువునకరుదెంచె గాధికొడుకుకడంకన్.

చ. పెరవునలాఘునన్ గడిమి బీరమునన్ బొలుపొందురాచదే
వరమెఱయంగ నేర్చిన కువాళపుమన్నియ మూఁకనేలతోఁ
బ్రాబలుగొడ్డు తమ్మిచెలిపట్టిని సంద్రము వేల్పు ప్రమానిఁ జం
గురు బలిఁ జాగపున్ మొదవునన్ గుపించి యాగినేర్పరి.

క. కలుములకుబేర యసగెలు । పులవేలుపు రాకొమార పుడమిన్ మెయితోఁ
మెలఁగువలగాయ పలుకుల । చెలువలరాయా దురంపు సెకకస్నేటీ.

మాలిని. కలుములచెలి చాలం గైప్రతోఁ బాలవెల్లిన్
గలిగిచెలఁగుచున్ జాగంబుతో మించుతేఁ న్
వెలయఁగొలములోనన్ బీరమున్ లావుమీఱన్
గలిగిపొలుచునైంతోఁ గమ్మవిల్వానమేటీ.

గద్య. ఇది శ్రీమదనగోపాల మంత్రిప్రసాద లబ్ధసారస్వత సుకవిజనవర్ణనీయ వచో
విభవ భావనామాత్య తనూభవ పొన్నికంటివంశవర్య తెలగనార్యప్రణీతంబైన
యయాతిచరిత్రంబను నచ్చ తెనుఁగుఁగబ్బంబునందు ద్వితీయాశ్వాసము.

త్రుతీయాశ్వాసము.

క. సిరిగుబ్బ చెన్నగొండల । దరులగతి మొగులుపగిదిఁ దవిలితిరుగున
మ్మరుతండ్రి మనువునసమల । నెరయునమీన్ ఖాన సింగిణీసుల్తానా.

వ. అటమీఁది తెఱంగువినుండు.

గీ. ఇట్లువచ్చిన జడచారి కెదురు గాఁగ । నరిగి సాఁగిలిమ్రొక్కి యా నతఁడొసంగు
నట్టిదీవనఁ గైకొని యలరితబిసి । నపుడు బంగరుగద్దియ యందునునిచి.

క. అడుగుందమ్ములుగూరిమిఁ । గడిగితగం గారవింపి కరమలరుచుని
ప్పుడువచ్చిన పనియేమని । యడిగినరాతబిసిఁ జూచి యోగియున్నతోడన్.

క. విన్నని మాటరూపై । యెన్నఁగఁదగినట్టిరాము నిఁకఁబాయమునం
బిన్ననిచూడకమలినా । జన్నముఁగావంగఁబనుపఁజనునని పలుకన్.

వ. ప్రేమమీఱం గొడుకు ననుపఁజాలకుండియు నతనిపరుషవచనములకు వెఱచి
యనిచిననుచు సంతసంబున నంతయు రాముఁడనుఁగుఁ దమ్మునితోడ రాజద
ద్వారిపజ్జం జనునప్పుడు.

చ. వెలుచగు ఱూపుతోఁ బుడుకపేరులు దూల వెసందనాలుకన్
సెలవులునాకికొంచు నిరుసేతులఁ గేడెము వాలుఁ బూనియై
పొలసుగవుల్కుపంగసురఁ బొట్టకుఁ గిట్టెంటుచు నార్చుచున్
సొలవకవచ్చె తాటకిఁ గనుంగొని రాజకుదారి రాముతోన్.

క. అదెతాటకియనురక్కసి । గొదగొని యేతెంచె దీనిఁ గూల్పుము కడుబ
ట్టిదమగు తపావుల నిది యూఁ । డదియని చూడకుము మిగులఁడాయఁగవచ్చెన్.

క. అని కౌశికుఁడు రాముఁ డనఁగ । కన్న లక్ష్మణుఁడు చేతివిల్లుఁగొని యెక్కిడి తూ
పునఁదానిఁ బుడమిఁ గూల్చెన్ । దనతమ్మునితోడ రాచదబిసి చెలఁగన్.

వ. ఇట్లు తాటకిం గూల్చిన.

మ. మరిలోఁ గిన్కను బండ్లు గీటుకొనుచున్ మారీచుఁడే తేర బ
ల్లిదపుందూపున సంద్రమవ్వలికి నోలిన్వానిఁ బోనేసి వే
కదియన్వచ్చు సుబాహునిం దునిమి వేడ్కన్ జన్నముం గాచి యూ
పిదపన్ రాజకుదారి వెంట జనకుం జేరం గ్రాంచు రానర్తిలిన్.

క. తనరుచు మిథిలకుఁ జనిపెం । పున శిల్పిక్రాంచు పందెమున గెలిచి జగం
బున మించు చాలు పేరిటి । ననఁ బోఁడిం జెట్టివై తన గ్చెన్నిగులన్.

గీ. ఇట్లు చాలు పేరి యొలనాగఁ జెండ్లియై । గాధిపట్టిననిచి కదలి చనుచుఁ
దెగియెనుర్వు రాచపగ పేలవేలుపు । బీరవిల్లఁ జక్కఁ బెట్టియత.

సీ. తగఁ బ్రోలికేగిన దశరథుఁడర్మిలి రాముఁ బట్టముగట్టు రహిఁ దెలిసి
కైకమానుపఁ దండ్రి కట్టడ చేసినఁ దోనతమ్ముఁడు నాలుఁ దోడరాఁగఁ
దనవీడు వెడలి కొందలముతో వెనువెంటఁ జనుదెంచువారల ననిచి పిదపఁ
బోడవులొల్లక మేటి జడదారించదము ల్సవరించుకొని గంగయవలి కరిగి
గుహునివాన్నించ యమ్మేటి కోర్కెలొసఁగి । నిలుపుచును జిత్రకూటపుమలకు నేగి
కాంచి తబిసులు తమ్ముఁ గారవింప । నచట నాకకొన్ని నాళ్ళుండె నంతనచట.

మ. కొడుకుం బాసినవంతఁ దండ్రి చెగినన్ గోర్కెన్వసిష్ఠుండు నై
న్నడిరాఁ గాఁజని చిత్రకూటమున నన్నుం గాంచి రమ్మంచు వే
డుడుగుం దమ్ములమీఁద వ్రాలు భరతుఁ బాలింగ దున్రాముఁడ
ప్పడొడం బాటుగఁ జెప్పి పీటి కతనిం బుత్తెంచి యా పిమ్మటన్.

క. దండకమను కానకంబున । యుండఁగ రావణుని చెలియ లొగిఁ గామయుతై
దండకు రాఁ లక్ష్మణుఁ డది । మొండాడఁగ ముక్కుఁ జెవుల మనుజుఁడు మాన్పెన్.

మ. గాసిలు దాసూడుసనఁగాఁ ద్రిశిరుండు ఖరుండు దూషణుం
డీసున రాఁగ వారి నని నేపడఁ ద్రుంచిన రావణుండు దా
వేసియు నుంగు రక్కసుల తేఁ బసిఁడి మెకంబు రూపుగాఁ
జేసి యలంపఁ బంపుటయు సీత కనుంగొని దానిఁ దెమ్మనన్.

ఉ. తమ్ముని నాలిఁ గావనిడి దానిఁబడిం జని వేడబంబుచె
య్యిమ్ములఁ గానలేక యలయించుచుఁ బోవఁగఁ గిన్కలోఁ దా
నమ్మి వేసి రేయొయుటయు నా మెకమప్పుడు ద్రెళ్ళుచుండి యో
తమ్ముఁడ లక్ష్మణా యన నెదం గరపిల్లుచు సీత పంపినన్.

గీ. ఒరులపని యేమి జేజేల దొల్ల నైనఁ । బోషమ కడిమిని గలనిలోఁ బొలియఁ జేయ
నన్న బలిమి యెటింగియు నతివమాట । కలికి లక్ష్మణుఁ డంతం తనొద్ది కేగ.

క. అతనిఁ గనుఁగొని రాముం । డోతమ్ముఁడ నేలచూచి నాకై తెడి యు
శ్లైవై తురెయని దూఱుచు । నాతెగిం మెగంబుఁ గొనుచు నరుదేంతన్.

సీ. జటదారి యైవచ్చి తడయక రావణుం డతివఁ గొంపోయిన నాకుటీంబుఁ
గొమ్ముఁ గానక కానఁ ద్రిమ్మరి రాముండు లక్ష్మణుండడవి నోలముల వెదకి
పనవఁగా సీతను గొనిపోవు రక్కసుఁ గని పోరి మడిసిన కడిఁది ప్రలుఁగు
ఫణుఁ దగినట్టి చందమదీర్చి యరుగుచుఁ బంపచేరువ గాలిపట్టిఁ గాంచి
యతఁడు దెలుపంగ సుగ్రీవునలరఁ జేసి । తమ్ముఁ గొలిపించుకొని వని నాయుడైన
వాలిఁ దునుమాడి మతి తన వాఁడననిన । యంగదు నిల్పి కొన్నినాళ్ల చటనుండి.

గీ. నేల చూలిని వెదక గాలిబిడ్డఁడు లోను । గాను గలిగి నట్టి కడి దిక్కొమ్మ
మెకపు గమ్ముల నన పమిచి యందటిలోన । ననుమఁడుప్పు కడలి యవలి కరిగి.

గీ. సీతఁ గాంచి యల్లఁ జేరి యా రావేలు । పానవాలు గాఁగ ననిపినట్టి
యుంగరంబొసంగి యుదిదనెమ్మది లోని । వగపు కొంత కొంత నాగుఁ జేసి.

వ. అట్టు రాముండనిపిన యానవాలిచ్చి యచ్చెలువం గనినయబ్బురం గొబ్బునఁ
బొంగి సింగారపుఁ దోఁటలోనుగాఁ దోఁపులు వెకలించి కాపులున్న రక్కసుల
నొక్కసంబిగా నొక్కమ్మడిన తనుఁడు మొదలుగాఁ బలువుర్ఁ బొలసుమేపరుల
జముని నెలవునకనిచి పెనఁకువఁ బట్టువడ జెట్టు పేదు కపడు గాడుప్రవట్టీప్కుఁద
రాకాసి మొనలు గనలి.

క. పట్టుకొని కట్టి రావణు । కట్టైనటను బెట్టి తోఁకఁ గ్రందుగఁ గోకల్
ల్చుట్టించియుంగలంబున । ముట్టించన నుమఁడలిగి మొగమిగురింపన్.

క. ఉలికిపడియుతని పీటుం । గాలతో పురినెల్లఁ గలయఁగాఁ ద్రిమ్మరి కో
వెలచాయఁ జేసి మిక్కిలి । యులరుచుఁ బలుమాఱు ద్రుళ్లినాఁడుచుఁ గినుకన్.

వ. ఇట్లు గాలించి యక్కపివరుఁ బట్టి క్రమ్మఱి యక్కొమ్మ చేరి గుఱుతు గొని వచ్చి రూఢియ సుద్దియుద్దండి నెఱిఁగించిన బొంగి రాముం డతనిఁ గౌఁగిటం జేర్చి గారవించి యుడుగరలిచ్చె నని చిన్నిపిమ్మట వేఁడి వెలుంగు ననుంగుఁ జాలించి లిపించి కడలి దాఁటి చనవలయుం జాటింపుమన వృషుఁ డట్ల చేసిన మఱునాఁడు.

ఉ. కొమ్మ మెకంపు రెల్లువలు గొల్వఁగ వేగిర మేగుదెంచి సం
భ్రమ్ము కడం దగన్విడిసి రావణు తమ్ముఁడు చేరవచ్చినన్
రమ్మని వానికిన్ముసుపె రక్కసి పట్టము సగి యేటితేఁ
జమ్మెగుఁ బ్రోవ యూమి మదినల్గుచుఁ దావిలు కేలఁ బూనుచున్.

క. కడునలిగి ప్రిదిసిలి చియు । బడలింపఁగ లేని కడన పట్టిరయె మఱి వా
డిడిదపుఁ దూపని నారిం । దొడిగిన బలుచిలుకుఁ జూచి తొలఁకుటుడుగుచున్.

క. అప్పుడు చూచిన నేమని । చెప్పను నక్కడలి కాకి చిప్పలు నిసుముల్
గుప్పలు దెప్పలు తిప్పలు । కప్పలు చిక్కంగఁ దుమ్ము గ్రమ్ముచునుండెన్.

గీ. కడలి యుప్పొడలు గైకొని చనుడెంచి । కడిఁది నూనిక ములు కానుకిచ్చి
తప్పు చేసినాఁడఁ దగఁ బ్రోవుమని రాము । నడుగుఁదమ్ములందుఁ బడి వడఁకుచు.

వ. తొలుమిరుకులు కడలనుం గానరాని యాపేనింబలు దెఱంగులం బొగడి.

ఉ. తెన్ను నకేను గాదనను దేవర మీయసమిజ్జగంబునం
దెన్నటికిం దిరంబగుచు నెన్నిక కెక్కుచు నిల్చునట్టు గా
దిన్నఁగఁ గట్టగట్టఁ జను దెమ్మనినన్ సిరగన్న తండ్రిఁ దా
మన్ననఁ జేసి పంపి తనమందను గొని రాముఁ డిట్లనున్.

క. మనవాఁడై నల్లుఁడు చే । ప్పిన మాటలు వింటి రింకఁ బెఱుతి వకమలల్
గొనివచ్చి కట్టకట్టుఁడు । చనవలయున్ గడలి దాఁటి సరగున ననకన్.

సీ. నెలతాల్పు దేవర యలిగినఁ బని గాదు వెండి గుబ్బలి దేక యుండనిండు
నేల గ్రక్కున గ్రుంగ నిల్వరాదేరికిఁ దెగియేదు కొండలు దివకరండు
నలిరేయుఁ బగలును నడక గానఁగ రాదు పుట్టు గ్రుంకుడు గట్లు పెట్టిరండు
ధవళ్ల వెంకులఁ దివియుట గా రాను లలిఁ బైఁడి కులదేక సలిపిరండు

మఱియుం బదు పేరుగలిగిన మలలనరసి । యున్నతావులు గదలింపకుండ విరంచు
మీఱలంచును బిలిచి నేమింపి పనుప । నరిగి కొమ్మ మెకంబులు నట్లు చేసె.

గీ. పిదప మఱికల్గు మలలెల్లఁ గదియఁ జేర్చి । కట్టఁ గట్టినఁ గౌసల్య పట్టి యుల్లు
వెల్లువలమున్న నడిపించి వెనుకఁ గదలి । కమ్మఁ దను దాన మున్నీరు దాఁటి యవల.

వ. వేలంబు విడియించి మిసిమేలంబుగా నాలంబునకు వెడలు రక్కసి యొడయని బెడిదంబున కోర్చి యన్నిన్నివేకంబులయిన మూఁకల నేలం గూల్చి యంత.

సీ. అనిలోన మార్కొన్న యతికాయుఁ జంపి కడిమి పిదప జిహ్వాఁ బడఁగ వైచి
ఖడ్గరోమును మేను కడికండలుగఁ జేసి పేర్మి విరూపాక్షుఁ జేరి పడిచి
యింద్రజిత్తును జముని కిడి కినసి పంచి కుంభకర్ణుని నేలఁ గూలన్నేసి
బలఁగంబుతోఁ గూడ బవరి యు రావణుఁ ద్రుంచి మఱియు రక్కసుల నందఱను గొంచి
విల్చి రాకాసి ప్రోలు విభీషణునకుఁ । దిరముగా నిచ్చి సెకబాసఁ దీఱఁ గట్టి
బాలు పేరింటి పూఁబోఁడి నోలిఁ గూడి । తానుఁ దమ్ముఁడుఁ దగనయోధ్యకును వచ్చె.

గీ. ఇట్లు వచ్చి రాముఁ డెల్లు తేఁ నిబ్బొద్దు । చూలిగా దృష్టి వాలిబిడ్డ
ఋను విభీషణుండు మొదలైనవారలఁ । గోర్కులొసఁగి యనిపెఁ బేర్కొనంగ.

వ. ఇప్పగిది సనిచి రాముండు కడలేని సిరులు దొలఁగి కదలి కడగాఁగల పుడమి తపవేళ్ల నిది కనువినుకలి నెలవు పుట్టుచేవిరివిగాఁ జెప్పంబడి జగంబులెఱిఁగినదగుట్టుం జేసి నీకుం గొంచెంబుగాఁ జెప్పితి నట్లగుట మీవంటివారికి నాంటి నడవినడ తేరం జనదని యజ్ఞదారిగా రవించి పంచిన నయ్యయాతి మగిడి కాలిడకలోఁ జను దెంచు నప్పుడు దప్పిగొని నలుగడలుం బరికించి.

క. తనదండ ప్రాఁకులుకఁ లో । మును గట్టిః బాలసంది మొలచిన చెట్లుం
జెనఁగొని చీకటి గ్రమ్ముం । గనఁదగు నొకపాడునూయి గనుఁగొని యంతన్.

సీ. మూటమాలై యుల్లిమలుఁ గుమైడాఁగిన నీటిరాయని కూర్మి నెలఁత యనఁగఁ
నామతోడి సయ్యాటకై యచ్చోటి కరుగుదెంచిన కానసిరి యనఁగ
జిలువకన్నియలతోఁ జెలిమిఁ గావింపఁగా వచ్చిన వలరాచ లచ్చి యనఁగ
నడవి సోయగమున కబ్బురమంది కన్గొనఁగఁ జేరిన పాఁపకొమ్మ యనఁగ
ననుఁగుఁ జెలిని బోలె నలరుఁ దీవియ నూఁది । నిగుడు మగము లోని నెగులు చేతఁ
జిప్పడేమియైన సరగ నాలించుచు । నున్న దాని నొక్కయువిదఁ గాంచి.

వ. వెలుఁగుపసి వారువంబు నిగ్గి చేరంజను దెంచిన నయ్యయాతింగని యమ్మెన్నెలఁ జింగినది గాన మదిలోనఁ బొంగున డలు నిలుపలేక.

క. వలిపెంబుఁ దెఱఁగు మోమున। నెలఁ జేసిన మంచుపగిది నెఱయంగాఁగో
వెలుఁగొల్చు చందమున నా। యెలనాగ కళంకి రద్ద చెలుఁగున నేడ్చెన్.

వ. ఇట్లు తెగినగాంచు నమ్మునివరం గనుంగొని మది గరంగంగ గదియవచ్చి.

చ. అపలున నెంతయుం గలఁగి యగ్గలికం గుడిచేయి సాఁచి మై
వడఁకెడు కొమ్మ కేలు చెలువంబుగఁ బట్టి యయాతి నూతిలో
వెడలి చియప్పుడమ్మగువ వేనలి కన్నులు మోము చెక్కులున్
మెడ చనుదోయి నెన్నడుము మేను పిఱుందును గాంచి వేడుకన్.

క. కరమరుమగ్న సప్పాలఁ తుక। గరగరికకు వెఱఁగుపడుచుఁ గలికీ నీ వె
వ్వరి దానవిందులో నే। కరణింబడవలసెఁ జెప్పుము కలతెఱఁగ నీఁడున్.

క. తను నెదకవచ్చి యటని। ల్చిన ఘూర్ణి కయనెడు దానిఁ జెలికత్తియఁ గ
న్గొనదియ త్తెఱఁగెల్లను। మును కెఱుఁగుటఁ జేసె రాచముక్కంటి విభోరకన్.

చ. కనుఁగొని నెమ్మనిన్నెగులు గ్రమ్మఁగ రక్కసి యొజ్జ యుంచుఁ బే
ర్కొనెఁద గునట్టి శుక్రునకుఁ గూరిమి కూఁతురు దేవయాననాఁ
దనరిన యిన్నెలంత నాక తప్పన కై వృషపర్వుపట్టి నూ
తనుబడఁ ద్రోచిపోయెనని దాని తెఱంగ దివిన్నవించినన్.

గీ. అతివ వృషపర్వుఁడన నెవ్వఁ డతని యనుఁగుఁ
గూఁతు పేరేమి తనుఁబట్టి నూతఁ ద్రోయ
నెంతపని యేమి జేసె నీ యలరుఁబోఁడి
యనుడు నవ్వాలుఁగంటి యయాతిఁ జూచి.

క. వినువృషపర్వుఁ డనంగాఁ। దనరున్ రక్కసుల ఱేఁడు తనకనిలోనం
బెనఁగఁ దగు మార్తు నెంతుం। గని యెఱుఁగక జగము తేలుఁగడ లేని సిరిన్.

గీ. అతనికూఁతురు శర్మిష్ఠ యనఁగ నొప్పుఁ। గూర్మి సకియలు వేగురు గొల్వ నెపుడు
నా చెలియఁ గూడి యీ కొమ్మ యాడుకొను। చునరమరలు లేని చెలుములననఁగి పెనఁగి

వ. తిరుగుచున్నొక్క నాఁడు.

క. రంగుతో తవ్వులఁ బూఁతల। నంగుగఁ జై సేసి యందునాడెడు తమి చేఁ
బాంగాగెడు వేడుకతో। సింగారపుఁ దోఁట కరిగెఁ జెలువలుఁ దానున్.

సీ. మెదలుతు మ్మెదదిమ్ము రొదల చేను పొంగి దులకించు ప్రాఁబొదల్ దూఱిదూఱి
పలుమాఱు విరులత్రావుల తావుల గుత్తివ యుయ్యెలల్ తగనెక్కి యూఁగి యూఁగి
వలిపపయ్యెదల కొంగులు దోలంగఁగ నిక్కి కొమ్మలందు మనల్ కోసికోసి
పైఁడి మెట్టికలెక్కి పైకేగి చేఁతగట్లాదు దాఁగురుమూఁత లాడియాడి

పరువులెత్తెడు సంచలఁబట్టిపట్టి । గట్టిపుప్పొడిమెట్టులు మెట్టిమెట్టి
యలసిచెమటలువాయ నోలాడఁదలఁచి యందఱునుగూడి కొలంతదవ్వరిగియచట.

సీ. పసిఁడిసోపానములపైఁగుంది కట్టకై కడునద్దుపైనజక్కవలకనలు
పరువంపుఁదొగలవెంబడిఁ గేరియాప్పవపట్టిలాడెను తేఁటిపట్టికిదుపు
తమకంబులుప్పొంగఁదరఁగయు వెన్నెలలెక్కికరమూఁగురాయంచ కన్నియలును
మాటికినెత్తమ్మి మఱుపునఁబింపిల్లు గూయుబెగ్గురు వాచకొమ్మగములు
మలసిచెలువంపుఁగలువల మాటునందు । మేఁతఁదలఁపక ధ్రాఁగురుమూఁతలాడు
నీటిపులుఁగులత్తటులులునిగిడిమెఱయు । సిరులసినెడుసొబగుచేఁ జెలఁగిమఱియు.

సీ. నలువగుకలువ మొగ్గలు జడల్గా నాఁచుపోలుపైన కుచ్చులిబోంతగాఁగ
గడునొప్పుసంకులు కామాతికవగాఁగ దామరవిరిముద్దు మోముగాఁగ
పైన్రాలుతొగరేకుకకపోలగ్గాఁగ బుప్పొడిమైనలందినబూదిగాఁగ
సిరిమీఱు లేఁదూఁడు సింగినాదముగాఁగ దలిరు లేఁదీఁగలాతంబుగాఁగ
ముదురుమంకెనపూవు కెమ్మోవిగాఁగ । దయలుచూపఱఁ గొలిపిడుకొమరుఁదనపు
జోగుబాలునుబోలెను సొబగుమీఱు । కొలనుగాంచిరిమదిలోని కోర్కులలర.

వ. ఇట్లుగాంచి దగ్గఱం జనునప్పుడు.

క. ఒడికపుఁదనసొబగునకై । కుడుచెన్నులు గలుగఁజూచి కొలనాయమ్మల్
నడకొలఁకులంచువారికిఁ । గడువేడుకఁదమ్మిచావి కానుకఁజేసెన్.

వ. చేసిన నచ్చెలువలు వలపుమించిన సొంపునం బెంపుగని కలంకవాఱంగిసిరిదొలంకు
కొలంకు కెలంకునకుం జని నిల్చి.

గీ. పలుదెఱంగుల సొబగైన వలువలూడ్చి । చెందిరపుఁ గావిపావడల్పొందుపఱచి.
చిగురుగరులన్ను దగుమరు చిలుకలనఁగ । నెంతలెల్లను గొలనిలోపల్లికిఁజనఁగ.

గీ. తరఁగ చేతులఁబరువంపువిరులమాత్తి । యమలముగ్గానుకగాఁ జేసియపుడు కొలఁకు
చెలియవారలయడుగులఁ జేర్చెఁదనదు । నాఁచుపేనలిపూఁదావి నవిచినిగుడ.

వ. ఇట్లు కొలనుసొచ్చి.

సీ. తమమోములకునుల్కి తగవడంకెదునట్లుతల్పుగొట్టెడునీటితమ్ములలరఁ
తమచన్నుఁగవలయందములకోడుటఁబోలె జక్కవలొక్కమైఁజడలనొగయఁ
దమకొప్పులకులోఁగి తలఁగిపోయెననంగఁ గప్పువిప్పగునాఁచు కడకుఁబోవఁ
దమకన్నులకుఁబీఁగి తలఁకుచందంబునఁ జెల్లగాఁగప్పలు తల్లడిల్లఁ
బూనితమచూపులకునోడిపోవుకరణిఁ । బలుమొగంబులఁద మైదల్ గలఁగిపఱవ
మిందుముందుగఁ జెలరేఁగిమూఁకలగుచు । నీటిలోనికిఁజను దెంచి నెలఁతలలర్చి.

గీ. చల్లులాడఁగ నప్పుడు చదలనెగసి । మగుడు తెః నీటితుంపరల్ దగిలెఁ జూడ
వారినీరాటకును మెచ్చి వలపు ర్గాయఁ । దానకురియించు పువ్వుల వానలనఁగ.

గీ. ఓలలిడి పట్టి సరిగిన వాయ్యనీట
మునిఁగి దవ్వుల తేత్తురు మదితలంతఁ
దలిమొగ్గల సొంపు వెడలుచుఁ జెలువు మీఱు
మేలితుఱఁగలి గొని యొద్దుమి చులనఁగ.

క. మగువ వడినీఁదుకొనంతా । నాగిఁ దవ్వుగఁ బోవఁ జూచి యొక్కతెకలంతం
దగవైచిన రేకులు మైఁ । దగులు దనదివేల్పు జేసిఁ దలఁపించెఁగడున్.

క. తమ్ములు నక్కుమ్ములకనుఁ । దమ్ములుఁ గనఁగొనచు నన్నదమ్ములటంచున్
జమ్మని క్రమ్మాయుచుఁ దుమ్మెద । దిమ్ములు వతిమూఁగ మునిఁగి తేలు గురతివల్.

క. ఏలనాగల గుబ్బలమదిఁ । జెఱలని జక్కవలు వచ్చుఁ జేరఁగఁ దమరా
బ్బలు వున్నదా యాబటువగు । చెలువున్నదా దానికెటుఁగఁ జెల్లునె యచటన్.

తరల. పలుదెఱంగులఁ బోవు చందురుఁ బట్టనన్నిటికన్నదై
యరిగి వెన్నువెంట నేగదు నట్టిజాబిలిమేపగల్
బలెజడల్గదు నీటఁ దేలుచుఁ బైపయింజను దేరఁగా
నిలువుటీఁతలవచ్చు కొమ్మల నెమ్మొగమ్ములు పొల్పగున్.

క. పాలఁగులనీడలు దగియెన్ । బలుపై యుప్పొంగుల పొలుపుఁ బడయఁగఁ గోర్కెన్
జలువ నెలంతలు నీటన్ । దలక్రిందయితపము సేయఁ దగిలిరనంగన్.

పంచచామరము. దర్పింగరంబు నిల్చి పొల్చి దాఁటి నీటిలోఁ బోరిం
జారి న్ముసింగి తేలి తేలి పొల్తుకల్దలిర్చు ర
చ్చరల్ మలంగలంచ మిచ్చు సంభ్రమంబుఁ బుట్టుచున్
దురీన లేచునట్టి జాడ దోఁప జూపఱెన్నఁగన్.

వ. ఇట్లు నీరాటసల్పునట్టియెడ.

క. సురకరువలిచుమ డెంచిన । దరిఁ బెట్టిన కోక వెల్లఁ దడఁబడిపోఁగా
నరిగియువిదెచ్చి చెలులు । బ్బురమగు తమచీరలెల్లఁ బూఁనసంగన్.

క. లలినీ నెఁతయుఁ దానును । వలువలు పిఁడ్వడఁగఁ దాల్చి పైకమెచెలువల్
దలఁపింపనెల్లెగిసినకన్ । గులుకుచు రక్కసులు జేని కూఁతురు తెగువన్.

ఉ. సెట్టవరేంద నింబగలు నేరమి పెట్టునటంచు వేలుపుల్
బైటియుఁ గొట్టమల్సలుప పిలని చెబలు వాఁప్పసోఁకుడ్డుం

బట్టముగట్టుకొన్న నృపపర్వు కూఁతుర నట్టి నేను నీ
కట్టెడు బట్టలంగట్టుమనె కావరమేటికి వచ్చెనీకనన్.

వ. విని యయ్యలనాగకు దేవయాని యిట్లనియె.

ఉ. ఉసురులోక్కటి గ్రమ్మఁబొందుటే। వెసరెంపుగనుండి వల్పవిద్యయునుకుఁగాఁ
గసరెడ విదితగవగునా। పసిబిడ్డవె వాయిదెలవి పల్కెదవు చెలీ.

క. అనవుడు నుపగకమిక్కిలి। కినుకం గెరనము నాడ గేలిగఁగొనుచున్
వినివిని వేసరి యొర్వక। మొనసి నవగతోడఁ గూఁడనీప నుచనియెన్.

మత్తకోకిల. ఒలిక్కసివంగడంబున కొజ్జకూరిమికూఁతురన్
గలవేలుపుఁగన్నియం దగనీవు గట్టి పుట్టమున్
దాలువందగు నన్నునాకని దానికర్మిఁ కబల్కెదా
నాలకింపకనూఁకి ద్రోచి గయాళియై చనియెన్వశీన్.

వ. అనియక్కలికి తెలియఁగెలింగించిన వినికటకటంబడుచు మగిడి పొగడందగు తేజినెక్కి మక్కువతో యయాతి తనప్రోలికిఁజనియెనట దేవయాని యుశర్మిష్ఠచేసిన యెగ్గుఁదల్లంచుమం జనిచని.

క. తనతోడవచ్చు ఘూర్ణిక। యను చెలికత్తియనుజూచి యయ్యింతిమదిన్
వెనఁగొనువగలంబొగులుచుఁ। గనుఁగొనలంగి మకవాసమఁగాఁదమకమునన్.

గీ. చెలువవృషపర్వువీడు నేఁ జేరనొల్ల। నయ్యకీజాడ నుపవృనీవ నుప నదియుఁ
జని యెతింగించుటయువంత పెనఁగొన గనాఁటిఁగాల్నడరక్కసియొజ్జవచ్చి.

సీ. కలువలుముత్యాలఁగనియెదు నోనాఁగఁ బొరిఁబొరిఁగన్నీటి బొట్టుజాఱ
నిరులొఁకటమెసంగి యెరవేయుమక్కలో నాఁ గప్పుఁగొప్పునననలుద్రేల
వలఁబడ్డజక్కవల్వాలె వల్పెపయ్యెద నిట్టూర్పులను జన్నుమిట్టలదరఁ
గళుకులై తమ్మిపైఁ గ్రమ్ముచుంచును బోలె మొగమునఁ జెమటతుంపురులెలర్పఁ
బండివాడిరయల దొండపంటిపగిది। మొనసివతువట్లువట్టికెమ్మోవిదనరఁ
జెన్నుదటిగిన సొగసుతోవిన్ననై। దేవయానఁ గనుంగొని తెగచవగచి.

క. మును ఘూర్ణికచే వినుటం। దనకూఁతుం గారవించి తలిరుఁబోఁడీ
చనునే వగవఁగనాకనెుడ। ననయము నగు నలువకైన నవుగాములోగిన్.

గీ. కొమ్మశర్మిష్ఠ తారాచ కూఁతురగుట। నెఱుఁగకీలాగు నిచ్చోట నెగ్గొనర్చి
తప్పు చేసిననదినీకుఁ వడవఁదగునె। కొండికయుఁగా దెయదియెన్నండు వినుము.

ఉ. చెన్నగుమాణికంబులను జెల్వగు గుత్తులబాము లేనుఁగుల్పదా
వవ్వెన్నెపసిండి కోర్కి గడువంగను బాలుకిచ్చి యున్నయేన్

కన్నము న్నఁజేయుమనసంబునమీఱెనువారు సాటియే
కన్నియ యల్కలేక యొడికంబుగ నుండెడి ప్రౌఢకెయ్యెడన్.

క. ఱట్టినఁ గొట్టిన బన్నము । మట్టినఁ నలుగయును వగపు మనుదొఁ గుచునే
పుట్టిన నలరిన మరలం । బుట్టువువారలకు లేదు పుణ్యంబోఁడీ.

వ. కావున నలుకనలఁదూవలకు నిలుకడయగుట దానివినవలయుఁ దెలియుమదియు
నుంగాక ప్రాచినా రోహనాక్రాంతవగలిగిన మదిఁదడంద గదిదియేమిరమ్మనవుడు
దేవయాన యతనికిట్లనియె

క. నిందుదలంపునఁ దరరా । పొందరుగారవమునే పొందాచ్చేయునం
గొండంతపసిండియిచ్చిన । నుండఁగాఁ దగునె వారి నొద్ద దంబ్రీ.

క. నెఱకొను చట్టితికంబును । జెలికారము మున్ను పుదనకుఁ జేసిన మేలుం
దలఁపక రెగ్గులు పలికెడు । నలుచలకడ నుండి రేని మోసము వచ్చున్.

వ. కావున నేను వృషపర్వుని పీడుపొగనొల్లననిన నతండు.

క. ఇట్టి యనుఁ బాసిన నా । కెట్టు మియున్నిలు చనుసులు లేవగదయనె
పుట్టునను ఏవ నీతో । నెట్టుంజనుదెంతుననుచు నెగులున బలికెన్.

వ. అత్తెఱంగున నుండ వృషపర్వుండటకువచ్చి వంతతోనెంతయు విన్ననయి యున్న
కన్నియం దోడలపయునిడుకొని బహుకఁగడ లేకకడలు కొను సడలునం
దగులు నాజలం గనుంగొని మ్రొక్కి యిట్లనియె.

సీ. దురములోఁ దెలగంటిదౌర సంగలపు వేల్పుఁ గడిమి గెల్చినది నీకతనఁగాదె
కలనిలో జముని రక్కసితేఁ నెదిరింప గాసిఁజెట్టుటయు నీకతనఁగాదె
యసిలోని నీటిరాయని గాద్పుఁ దెరలించి పెంమాలు జెల్ల నీకతనఁగాదె
వెయ్యానజక్కుల గమికాని మక్కటిఁ గుదిలపెట్టుటయు నీకతనగాదె
తమ్మిచూలియు వెన్నుండు దలఁకి మాకుఁ । గలఁగు చుండుట యెల్ల నీకతనఁగాదె
కాకయుండినఁ దలఁప రక్కసులకెల్లఁ । జేకునిల్చునె జేజేల పేర్మి కతన.

క. అని పలికి దేవయానం । గనుఁగొని రక్కసుల తేఁడు కలఁగకు నీకీ
కినుకేమిటఁ దీరెడునది । వినిపి పుమొనర్తు నట్ల వేగిరమనుడున్.

వ. దేవయాన యిట్లనియె.

క. అట్టైన నీదు కూఁతిమి । పట్టిని శర్మిష్ఠ నాకుఁ బనిసేయంగాఁ
గట్టడ సేయుమట్టన్నను । నెట్టన రక్కసుల తేఁడు నెమ్మదిలోనన్.

క. కరమలరి కూఁతుగను పెం । పరయక యాతండు దేవయానకొసఁగె వే
వ్వురు విరిబోఁడులతోడుత । వరుసను శర్మిష్ఠఁ దెచ్చి వరపుఢుగాఁగన్.

వ. తీవ్రకోపవ్యపదర్పాంధు తనకూఁతు నిచ్చుటకుఁ గంతసిల్లు దేవయ్యన. జాబిల్లిప్ర
నకిట్లనెను.

క. ప్రహస్తికాలమిటం । జూదము ముంగురులు గూడఁ జుంగొనబున ని
ట్టిడేరి కట్టుదప్పిన । చేడియ నెంకనైనఁ బెండ్లిసేయందగదే.

గీ. అనిన శుక్రుఁడనియె నాసోఁకుఁజేనితోఁ । గలదు దీనికొక కళంకముఁ దుదొల్లి
తెలుచ నేల వేల్పుఁ బెండ్లి గాకుండె నా । మనుచుఁ గినుకఁ బలికి యతఁడు చనియె.

గీ. అంతకతమున నీయింతకెంగుఁ దగిన । చెలువు నెవ్వని గూర్చనో నలువ యనుచు
వంతనున్నాఁడఁ గాక యీ వాలుఁగంటి । బెండ్లిఁ దూఁగించుటది యెంత పెద్దమాకు.

వ. అనవుడు.

క. అయ్యా కేచుఁ దన నెవ్వం । డయ్యోయీ ముద్దరాలి నట్లనఁగఁ గతం
బెయ్యది యనవుడు నత్తాలి । దయ్యంబుల యొజ్జ వలికెఁ దగ నాతనితోన్.

సీ. వినుము దనరక్కసులును వేలుపులుఁ దొల్లి కలనిలోఁ బోరాడి పోలియుచుండఁ
దెగిన సోఁకుఁడు మూఁక మగుడ నా బలు విద్దె పెంపుచే బ్రదికి రంపిల్లుచుండ
జేజేలు పోలివోవుచు చేయునట్టిది లేక కెంకతోఁ బొగిలి యాకే లెటింగి
యిట్టి నేర్పు రాఁ బ్రోడ యెవ్వఁడో యనఁ జాలఁ దలపోసి తమ యొజ్జ దండ కరిగి
విన్నఁదనముల చే సొంపు చెన్ను దఱిగి । యెందఱును మ్రొక్కి ముందఱ కరుగుదెంచి
కలఁక దగ్గుత్తికల చేత నెలుఁగు రాలు । పడుచునుండఁగ నిట్లని పలికిరపుడు.

గీ. రాజమగఁడైన వెనుకను గాజుకడియ । మన్న సామెత నిక్కంబె యయ్య మాకు
నీవుగిల్లియు నేటువంటి నైగులుగల్గె । నింక మా చందమేమని యెన్నుకొనఁగ.

క. వినురక్కసులును వేల్పులు । ననిరెయెడు నీరెంత దెగల నాశుక్రుఁడు నీ
వును గద నడిపెడువారతఁ । డనిసీల్గిన పోలసుదిండ్ల నందఱ మనుపన్.

క. బలిసిరి రక్కసులనిలోఁ । బొలిసినవారెల్ల మనఁగఁ బోయిన పోకై
యలసిరి వేల్పులు మగుడం । దలఁకొను బ్రదుకాస లేమిఁ దలఁపవు దీనిన్.

క. అనయము నీతో సరివాఁ । డనిలో రక్కసుల మొనల నన్నిటి మనుపన్
దనవారిఁ బ్రోవఁ డితఁడన । వినుచును నీ సడికి నెట్లు వెఱవవు తండ్రీ.

గీ. ఒరునిఁ బ్రోచుటకొఱకుఁ గానరుగుదెంచి । చెనఁటి నైనను వేఁడఁగాఁ జెల్లుఁ బుడమి
వెల్లిమ జేజేలంగమిఁ బ్రోవ వెన్నుఁడరిగి । రక్కసుని వేఁడె నత్తనికిఁ దక్కువేమి.

ఉ. దేవర పట్టినిక్కుచు మదంబసి బిడ్డఁడు నాక పేర్మి సం
జీవనిఁ దేరఁ బంపుఁ డది నేర్చు నీతఁడు చేతఁ బెంపునుం

జేవయుఁ గల్గువారలకుఁ జిన్నఁదనంబు దలంపవచ్చునే
కావున దీని నియ్యకొనఁ గాఁదగు మాపయిఁ బెల్లు ప్రేమ మొదిగాన్.

చ. అనవుడు నెట్టకేలకతఁ డర్మిలిఁ బంపఁగఁ గచుఁ డువచ్చె ను
మ్మును బోడఁగన్న మేమతని యుద్ధసాంకేతు రూపుఁ జూచి ర
మ్మని కడుఁ గారవించి మది నారసి కూరిమిఁ జెప్పుచుండఁగా
నాతన కెడు నేర్పుచేఁ జదువు మెల్ల చెప్పని దేవయానతోన్.

వ. ఇట్లు చదువుచు.

క. చట్టుఁదనంబునఁ గేళుమా | పట్టునఁ గనికరముఁ గూర్మి బయలుపడంగా
నెట్టుకొన వేల్పుటొజ్జల | పట్టికచు డోరిమతోడఁ బనులొనరించన్.

ఉ. ఎన్నఁడుఁ గంటరేను విను మిత్తెఱఁగెల్లను సోఁకురాయ యూ
కన్నియ దేవయాన యది గ్రమ్మెడు ప్రేముడి నిచ్చలుంగచుం
గన్నులఁ గానకుండిన వగం బురపిల్లి యొడల్లొటంగుఁ దా
నిన్నవి యేమి చెప్పఁ గనిగ్మలికిఁ గల కూర్మి నెట్టికో.

క. ఇత్తెఱఁగునఁ దొయ్యలికి | న్నెత్తురు పాత్రగు మనతఁడు నిచ్చలు మనలో
హత్తిన ప్రేముడిఁ జదివెడు | నత్తతి నాకనాఁడు తేపటంతఁ గడంకన్.

క. తనకుఁదగు నేలవేల్పుఁ | బను లెల్లను దీర్చి ప్రేల్మి పసరముఁ గావన్
జెనుకొని యడవికిఁ నరిగినఁ | గినుక రక్కసులు వాని గీటణఁచి వేసన్.

గీ. పట్టి యొక ప్రమాసతో నటుఁగట్టవైచి | మరలవచ్చిరి యంతఁ దామరలవిందు
కచుని యునికికిఁ దలఁచుచు గడగుఁ బోవు | కరణిఁ గని పట్టి పటము టికటికమునఁగె.

వ. కచుండు రామికి దేవయాన తద్దయుం బురపిల్లుచు నట్లనియె.

గీ. అకట ప్రొద్దుగ్రుంకెఁ నావులుఁ జనుదెంచెఁ | గచుఁడు రాఁడిదేమి కతమొ నేఁడు
విలువ గమలు రక్కసులుఁ గొట్టుమిట్టాడు | నడవిలోన నేమి యయ్యెనొక్కొ.

క. అనివగచు దేవయానం | గనుఁగొని లోచూపుచేతఁ గాంచి కచుండేఁ
బనిచెలి సంజీవని నట | యూరువుగ మైనసుఱునించి యతని దెచ్చెన్.

వ. ఇట్లు పెక్కువరుసలు రక్కసుల యుక్కువంబున మక్కువ బ్రతికింపనుఁడి వెండియు
నొక్కనాఁడు.

క. అడవికి కేలిమి పసరము | బడిఁ జన రక్కసు లెతింగి పట్టుకొని కచున్
వడిబూది చేసి నాకుం | దోడి బడఁగాఁ గల్లునీటితో నిచ్చిరొగిన్.

ఉత్సాహ. గుట్టుతోడ నట్లొసంగఁ గ్రోలియేను నన్నుతో
గట్టుపాటియుండ నంతఁ గ్రుంకుమెట్టకత్తపుం

జట్టుమీఁదఁ బ్రొద్దుచేరె సంజతోడనీటిరా
పట్టుపయ్యెంపుగోఁడపట్టుపైఁ దిసానసాన్.

క. అక్కుచుండు రామిఁ దప్పుడు । పొక్కుచు నీదేవయాన పొడమువగనయో
రక్కసులచేత మడిసెనె । యక్కట తనుఁగన్నతల్లి యటుమట గుడువన్.

ఉ. అక్కరులాముగఁబు చెలు వారనుఁ దమ్ముఁ సోయగంబు నా
యక్కను జేతు లానదుము నాపిఱుఁ దాతోడ లాయెయారపుం
బక్కలు మెట్టుఁ దమ్ములను బ్రేముడినామదిఁ బాయకుండఁగా
నక్కట మెట్టు గామ ఱతు నా ఱపిదయ్యము యింత చేసితే.

క. మునుపలువదొంగిఁగి మదినా । కినుమునఁ గావింపఁబోలు నిమ్మెయిఁ గాకుం
డిననింతతడవు కచుని । గనుఁగొనకుండ టకు నెట్లుగా నిటులోర్తున్.

క. అనివాఁడు రాకయుండినఁ । దనమేను దొఱంగ మదిని దహాతహా పసు దీ
సినిఁ గాంచి చాలవేసరి । యనసినవగ డిందు పలుప నే ట్లంటికిన్.

క. పనువేల్పుటొజ్జ కొడుకని । కినుక న్రక్కసులు వాని గీటఁడఁ జెదరా
తనఁ గాంతవగవనేటికిఁ । జనఁ గాకలపుట్టు వేమ చక్కఁ గఁ గడఁకన్.

వ. అనవుడు మిగులవగలనాఁగిలి యిమ్మగువ యిట్లనియె.

చ. గానములప్రోక యంగిరసు కూరిమిమన్నఁడు వేల్పుటొజ్జపే
ర్మిని గనుఁగొన్నబిడ్డ మఱిమీకును జట్టు కడిందిరూపునే
ర్పును గడు సేమ ముంగలుగు ప్రోడ పతా తొలువేల్ప మూఁకచేఁ
జనికచుం దలంప మదిజాలిఁ గరంగదె యెట్టివారికిన్.

సీ. జగములఁ గలిగింపఁ జాలునల్లాగముల దొరపట్టియైన యంగిరసుమన్నఁ
డరయవేల్పులకెల్ల నయ్యగారనంగ నుడుగు జేనిఁ గూర్మి కొడుకుఁ గొ
వేనూలు నోఁచన నోముల పంటయై కనుపట్టఁగాఁ దారకన్నబిడ్డ
భృగువుమూడవయప్పతగఁ దీర్పఁ గలిగిన పినుతిన్చి నగునీకు ననుఁగుఁ జట్టు
నేలవేలుపుమొదలిటి నేమములకు । నెలవు చెలువపు గమికాఁడు పిలుకుమారి
రక్కసుల చేతఁ బోయిన యక్కచునకు । వగవకెట్లోర్తు మైరొల్ల నాగులందంద్రి:

గీ. అతనిఁ జూచికాని యారగింపనటంచు । వగచుచున్నదీని తెగువరొఱఁగి
చదిలికడుపులోనఁ జేపట్టి కలఁచిన । యట్టులైననోర్వ కడలి న్నెన్ను.

మ. వినులోఁ జూపున నేలపైనడవులున్వాళ్ళు న్నలల్సంద్రము
ల్పనుదీవుల్గు పల్లియ ల్వేదకి పోజిల్వ తేడ్లిమ్ములు

స్వప్నక్రోశమ్ములడు వేలుపున్నెలవు లన్నింజూచి యేఁ గానలే
కనయఁబున్న దినమ్రముఁ న్నగపు నాకంతంతయుఁ గ్రమ్మఁగన్.

గీ. మఱియు నిట్లుచూడ మదిలోనఁ దోఁచినట్టి | గంటిబాదియగుచుఁ గల్లలోడఁ
కలసినాఁడు నొంప్పుఁగడుపులోనఁ నయున్న | కమసుంతసంబు గడలుకొనఁగ.

క. కలుదోసంబున రాకా | సులుచేసినయట్టి కానిపొప్పును మదిలోఁ
దెల్పికొని యెలుకవాడమినఁ | గలఁగుచునిట్లంటి నిజ్జగంబుల నిల్పన్.

క. తోలుబాములబలునేమం | బులతోడం బెక్కుజన్నములు నేయంగాఁ
గలతెలివిఁ జెలుమనియ్యెడఁ | గలుద్రావందగునె యొఖుకగలవారలకున్.

క. అంకలుద్రాపుట నైయెన్న | కిని గాదని పలికె పంతగించుచుసంజీ
వనిచేతఁగడుపులోఁగచు | నమువునద్రుతికింపఁ దెలిసి యాతఁడిట్లనియెన్.

ఉ. ల్లావుఁగడంకయు న్మతిన లంగని మేనును బొందఁగ ల్గెనే
దేవరకృద్దెచే బ్రదికితిం దగ నీకడు పింక వెళ్ళనే
త్రోవయొ యరాని తీవలయుఁ దోఁచినలాగున నన్నుఁ బ్రోవఁగా
నావుడు నోపకుండు మని నామదిఁ దోఁచుచె ట్లొకో.

వ. అని పలుదెఱంగులం దలపోసి.

క. వినుకడుపు వ్రక్కలించుచుఁ | జనుదేరఁగ నోలిపడ్డసరగనెకడఁకన్
నను బ్రదికింపఁగ సంజీ | వని చెప్పితిఁ గచునకపుడు వదనికూర్మిన్.

గీ. బ్రతుకుత్రోవయిట్లు పరఁగనేఁ జెప్పినఁ | గచుఁడుపదటనిండుఁగడుపు వ్రచ్చి
పుట్టుగట్టుచటిం బొంకమ్ము తమ్ములపింయు | కరణిమేనితెప్ప కడలుకొనఁగ.

చ. వెలఁగుచు నిట్లు దాఁ గడుప్రచించుచు వెళ్లిన మేఁలోను సుర
దొలఁగుట నేలఁ గూలఁబడినఁ దోడనె నన్ బ్రతికించి నేర్పుతో
వెలసెను మానికింబ్రతుకు వ్రద్దెయు మిక్కిలి యింపుతోడవే
ల్పులుఁ గొనియాడుచుం గురియు పువ్వులవానలు మీఁదఁబర్వఁగన్.

వ. ఇట్లు సంజీవనివడసి కచుండు తాఁ దడవున్నవాఁడయి మాతో నొక్కనాఁ డిట్లనియె.

క. మీరును మీదేవరయును | గారవమునఁ బ్రోవఁ దడవుగా నిటనుంటిన్
గోరినది గల్గెనిప్పుడు | తారను మాతండ్రిఁ జూడఁ దలఁచితి ననుడున్.

ఉ. పిన్నవుగాన నీవు కడుఁ బ్రేముడి మాయింటిలోనఁ ద్రిమ్మరన్
నిన్న బలెందలంపఁబడు నీవిట నిల్చిన పెక్కేండ్లు మా
కన్నులు వాచు నీమొగము గానక యెప్పుడుఁ జూడకున్న నా
యన్నయు దేటికిం దమక మారసి చూచిన యింత కాఁడవే.

క. నీవనఁగ దేవయానన । గావఁ తే మాకు వింతగా దేకద నీ
కీవేగిర మేటికిమది । నావుడు నతఁడిట్లు నన్నాళ్ళుండి వెసన్.

వ. తన పీటికిం బోయెదనని విన్నవించుటయు.

సీ. కరము పెద్దయిన యంగిరసు చెంతకుఁ బోయి చక్కఁగాఁ జాఁగిలి మ్రొక్కెనను
జేసేల రాజయ్యె చెలఁగెడు మీతండ్రిఁ గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి కొంగ యౌననుము
తనతోడఁబుట్టువుఁ దాఁగనె నెమ్మదిలోన గర్మిలి దైవార నడిగెననుము
కడు జయంతుఁడను లోకుగాఁ గొమాళ్ళను గూర్చ వేల్పులన్నిని దీవించెననుము
మఱియుఁ దక్కినవారి నా మాటగాను । తగిన లాగునఁ బలుకుమం దఱకుఁ జాల
నలరు నీవని చెప్పిన నను పసతఁడు । నరుగ సమకట్టి యున్నచో నప్పుడెఱిఁగి.

సీ. ముద్దు వెన్నెలగాయు ముత్యాలతిన్నెపై బైఁడి యుయ్యాలఁ గండ్లు పాలనైచి
చిఱిచియాడి యాడి తామర కెంపుఁ బీటపై నోమనగుంటల నజ్జగించి
పాఁపమే పరిపచ్చ పన్నారులోవులఁ గుఱుకు గుజ్జనగూళ్లు గుడుచుటుడిగి
తనయీడువారైన తలిరాకుఁ బోండ్లతో సిరిబొమ్మపెండ్లిండ్లు సేయకడవి
తోడి చెలులెల్ల వెఱఁగుతోఁ గూడ రాఁగ । గొనబుఁ గనుదమ్ములను నీళ్ళు గ్రుక్కుకొనుచుఁ
జిన్నిపేరిజాఱఁగఁ జిన్నవోయి । తెగువనచటికి నేతెంచె దేవయాని.

వ. ఇట్లు వచ్చిన నక్కచుం డిట్లనియె.

మత్తకోకిల. తోడఁబుట్టుగు కన్న నీవాగిఁ దోడు నీడయి ప్రాణఁగా
నీడ నిక్కొద లేక యుండితి నింక మాతలిదండ్రులన్
జూడఁ బోయెద నయ్య వారలఁ జూచి రమ్మని పంపినో
చేడియా మదిలోన నాదగు నేమమారయుచుండుమీ.

క. అని పలుకఁ గొమ్మ చిక్కిలి । తనమది గలఁగింగ నిట్టితలఁపులు గలవే
మును నీకు [illegible] దగులము । నానతించెం దమ్మిమోవి యుల్లము లంకెన్.

సీ. మగురు వేల్పులు మెచ్చ భృగువునకర్మిలి మనుమఁడన్నది నీకుఁ జనవుగాదె
యనయంబు దొలివేల్పుటయ్యగారికిఁ గూర్మి యల్లుఁడన్నదనీకు ననువుగాదె
పొగడు నీలువు చేతఁ దగు దేవయానకుఁ బెనిమిటియనీకుఁ బెంపుగాదె
తుదవృషపర్వుండు మొదలైన రక్కసులెల్ల మన్నించుటదినీకు వన్నెగాదె
తోడఁగియ్యాఁ గామినీ మదిఁ దోఁచకున్న । ననుఁగులగు పెద్దవారల నడిగి చూడు
మేలపిడనాడ నాలిగోనే లునన్ను । వినుము చెప్పెద మాటలు వేయునేల.

క. అంఁ జెవులు మూసి కొనుచుం । దనమదిలో నలిగి కచుఁడు తలిరుంబోఁడీ
వినఁదగని పల్కుకు పలుకం । జను నే తలపోయనిట్లు చాలును దుగుమీ.

క. వినుచదువు చెప్పినతండ్రి । దనతండ్రియు నొక్కరూప తలఁపఁగనదిగా
వున నీవు నాకుఁ జెల్లెలు । వనువగునా యట్టిమాట లాడఁగ నీకున్.

ఉ. నావుడు దేవయాని మదినాఁటిన యల్కను బైఁ నీకు సం
జీవని పంపుసేయదని చేరికఁ బల్కె నతండు మిక్కిలిం
దావగ నొంది యోసెలంత నాకదివమ్ము ఖపోయె నేనియున్
నీతని నిట్ల నీవలన నేర్చినవారికిఁ బంపుసేయుదే.

క. అనికినక్క తోడ నిటువలెఁ । బనిమాలిన పాటనన్నుఁ బలికితివటుగా
వున నీకు నేల పేలువు । ఘనిమిటి గాకుండునను చుఁ జెలుచన్నాడి పెన్.

వ. ఇట్టి కొమ్మ బలికి కచుండు తన నెలవునకుం జనియెనని పలికి శుక్రుండు వృషపర్వుం
డును దోషనేగుదెర వీటికిం దోడ్కొనివచ్చిన దేవయాన శర్మిష్ఠగోలుపు
పాటలం దేటమాటలం దోటలం బ్రొద్దుగడపుచు నుండెనంత.

చ. కొఱలెడు తేజుచేఁ బసిఁడి గుబ్బలియు న్నటి వెండికొండయుం
గెరఁగునటంచు సంద్రములు కాఁకలనింకునటంచు నెల్లెడ
న్నెఱయున సంపుఁగ ప్పారము నించిరగంబులఁ గల్గువారలు
దఱుగొని యాపుచుండఁగ సతంబుగ రాసిరిఁగన్న పెర్పరి.

క. పురుకుత్సు రంతిదేవు స । గరుని న్మాంధాతఁ బృథుని గయుని దిలీపున్
భరతు యయాతిం దెగడెడు । సరవి జగములను మించు చాగ ప్రఁగడలీ.

మాలిని. నలుమొగములచూలు న్నల్లనామేనిడాలుం
జెలఁగునడుగుజాలున్ జిందముంజుట్టువాలు
న్వలచుకలిమియాలు న్వన్నెముప్వాల్వమేలుం
గలుగునతఁడు నీపైఁ గల్మితోనుండుమేటీ.

గద్య. ఇది శ్రీమదనగోపాల మంత్రప్రసాద లబ్ధసారస్వత సుకవిజనవచోవిభవ
భావనామాత్య తనూభవ పొన్నికంటి తెలగనార్యప్రణీతంబయిన యయాతి
చరిత్రంబను నచ్చతెలుఁగుఁ గబ్బంబునందుఁ దృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.

క. సిరిమీఱిన రాజేంద్ర । వర మానిసితనము పూని వచ్చిన సెకకన్
దొరవేలుప బలుసెలుకడ । తతికొండ యమీనుఖాంతలఁ పులనెలవా.

వ. అటమీఁది తెఱంగు వినుము.

చ. కరువలిరక్కసుల్ కెరలి గ్రమ్మివడంకఁగఁ బ్రామఁకువేల్పులన్
దాఁకొని యూకు రెంటటములు దోఁచఁగఁ గోఁతల కూఁతఁ జెప్పఁగా
సరియుమహార్ణవంగడిమి నామని వెన్నుఁడు నొంపఁ జిందు వె
న్నుఁబలె లేఁజిగుళ్లనెరెఁ దోఁపుఁ జూపఱ చూడ్కి పండువై.

సీ. అలయింటఁ జెలఁగు రాచిలుకలచాలు పల్ వేలుపు మన్నని పిండ్లుగాఁగఁ
బూఁచినియులఁ జాలఁ బొదలు తేఁటులు గ్రమ్మఁ గహిమించు మనుఱుతులు రవలిగాఁగ
మూఁగిన లైపోష్టమైన చీఁకటి గ్రమ్మఁకుల చాళ్లుగాఱొన్న మొగుళ్లుగాఁగ
పెలుగురి మొగ్గజాలు ఱిదేనియలసోన వదలక కురియు పెన్ వానగాఁగ
వేసవులు మెఱుఁగోటల నాయకోములు వెలఁగులెల్లను మెఱుఁగు దీవియలు గాఁగఁ
గ్రమ్మి యుప్పొంగు మను దోలు కారువోలె । వలపు నెఱపుచు నామని పొలుపు మీఱె.

గీ. ఎఱిమిమైజాజి యూరఁపు లేమొఁగులను । నించు నామని యను తెలినోఁటి మెకము
గొల్లగను దగిమేఁడుగులను మొగ్గలను రెండమరంగ మిన్నెల్లనలమికొనఁగ.

క. క్రంతకొసరుగురుజోంకము । లందగెబలుమావుచెంత లలినెల్లెడలన్
జెందిరపుఁగాపు పసగల । నందంబగు మరుని తేరు లనఁగాఁ బోలుపై.

మత్తకోకిల. ఏచెమావులు క్రొవ్వులన్ దగునిప్పలున్ గురివెందలున్
బూచెనిమ్మలు దాడిమ్మలుఁ బొన్నలున్ సురపొన్నలున్
గాచెఁ జిన్నల కన్న మున్నగ గంగరావులు మావులున్
రాచెఁ గొమ్ములఁ గింగిఁ గోఁగులు రావులున్ గడుతీవులన్.

శా. ప్రేలుంగొమ్మలు నేలదారసిలినన్ వెళ్లంగ రాకుండఁగా
లోలోఁ ద్రిమ్మరు నాలిగాడ్పులు పగళ్లన్ రేలుఁ బూఁదావులన్
జాలన్ గ్రుమ్మిచ్చిలి ప్రోవఁ బట్టుకొని పజ్జన్ బచ్చగండార్లలో
సోలన్ గా[illegible] బెట్టె కామని యనన్ జూపట్టె తేఁదోఁటలన్.

గీ. అనురెంబుప్పొడి కుప్పలై యంతనంత । మెట్టదామరపాకుల మీఁద జాతి
పైఁడి మూలాలి పేళ్లవాయుఁదోఁట । కలిమి చెలి పెట్టు కలవంటకంబులనఁగ.

చ. చలిమిరిగాడ్పుచే నెగసిసన్నపుసుళ్లగు చాకసంపుమం
దలపిలసిల్లెఁబుప్పొడులు దట్టముగా మదిఁగ్రమ్ము కూర్మిచేఁ
గలఁగి విరాలిఁ గుందు తెఱఁగంటి నెలంతలమీఁదఁ జొన్ప పూ
విలుతుని పైఁడిచుట్టలుఁగు వేలములుంబలె సొంపు పెంపునన్.

క. అగిసెంచరుల్ కరువలిచే । నెగయందోఁ దేఁటిచాల్పు లేగుందఱులై
తొగరాచపదుపులన్ వెను । తగులుచు నెలదిండిపింపు దాల్పుసుపగిదిన్.

మ. ఎఱమింటి దమ్మిద్రమ్రోఁతవాసెరవరై యింపొందవత్తిల్లుకో
వెలసీకారుల కూఁకపాటలమరెఁ జేశిక్కుఁగోనాదిగా
ద్పులపేరంగలవట్టువుల్ గలపఁగోఫ్రిల్ చూపులేఁడీవపా .
త్రలకయ్యావునిపూవుమత్తైప్రసవుల్ దాల్ప గ నిచ్చెఁగదన్.

వ. మఱియు విరితేఁయ లానిపూని మత్తిలి తత్తఱంబున దిగుగు తేఁటిమొత్తంబులి రొఱకలసేన్నం గరువలి గట్టునఁట్టువ గఱప సామసిరా తేనెకవ నానతీవపాత రలముందఱఁ గ్రింకుగానెత్తినమవ్వాఁపునుప్పటంబుల తెరలమఱిపులసం గ్రమ్ము పూనుమ్ముల మన్మరంబులం గొమ్మలంగానక త్రిమ్మరు కలికిరాచిలుకల పలుకుల రొదల నెదలు కలంగ మెలంగు తెరువరులనేయ బాసటంబుపికికేన మరుఁ చిలుకులు వాసి తుమ్మెదదిమ్ములనలరు నలరులఁగాంచి వలతేని కానిపనిఁగినుకం గనుంగొను తోఁటకలిమి చెలియచూపులసొంపునంగె పుపోసనఁబులగు దాసనంబులునుదాస నంబులుచీఁకటి మ్రాఁకుమూఁకలలోన నిరులుదొరలు తమదాయయగు కేఁడి వెలుంగునింగికివెఱచి పఱచిన సతఃమైపుట్టుగులం బట్టిలోఁ నడుకొన్న వడువున నన్నగేకిసలుగొట్టు నిగ్గపట్టి కింసునుఁబోలెఁ జెలంగుకోవెలలునుగోపెలల్గారుం. జిగురులుమియంగ నమ్మిటితోనానిన మానికంబులు వెడలించు నించుమొగు లుం దెగలని చెట్టుగానాడు జట్టునట్టువపిట్టలు కఱికిలువతెఱవలను తలఁపు పొంపున జడలకొడియ వడివడిందివ యుయ్యెలలూఁగు మగువలనగవు వెన్నెలలోన తక్కులపెక్కువలుఁబోలెఁ గానిపించు పొన్న మొగ్గలును బొన్నమొగ్గలహత్తిన ముత్తైపుందొడవులయ్యెడనడి పూఁదేనియల జలకఁబాడు తోఁపువేలుపుఁజానకు దిద్దినఁద్దంపుఁ బసపుముద్దల యొద్దికందగు పెద్దఁమ్మపండ్లును నిమ్మపండ్ల యచ్చ పుఁ బచ్చడాలు చాలనీలుచుం గారుగోఁగులపై బన్నాఁజనుపకంబులని కలంగి తొలంగి చేరికతిరుగు తత్తరంబుల తేఁటిమొత్తంబులం గేలిచేసిమించు తీవెచానల గొలుంగులనం గులుకుపలుకులుగల కలికిచిలుకలును జిలుకముక్కుల నొక్కఁబను మారేడుంబండ్ల చెన్నుగని తమయున్నల చన్నులపోలికలనవిరాలింజాలింబడు తెరు వరులంజూచి నగచు మ్రాఁకులకన్నీరునుం బోలెజోరునంజాలు పూఁదేనియలును బూఁదేనియ కాలువవాళ్ళ నల్లంబడి వడివడిందిరుగు మరుని కెంపుబొంగరంబు లుంబోని మెట్టదామర మొగడలును దామర మొగడల్గందెగడు పిన్నచన్నులు గల కన్నియలున్నఁ చూపం బూఁదేనియలాని తేనియలయందుఁబాడు నేర్పులకు మెచ్చి పచ్చవిల్కాఁడు గురియించువిరివానలు బోలెఁగరువలిచేఁ దొరుఁగుపరు వంపునసలునుంగలిగి వలరాజులాయంబునుం బోలె మావులకుం దానకన్నైచాల.

సోయగంబునం బోలె మోవులం బాపటలసొంపుమీఱి వెలయాంద్రచిన్నల చెన్నున
గ్రాలుటలం బాదలి తోఁపుచూపఱకు। జేరామనిగా నాయకియొప్పెనంత.

క. తోరపుఁగన్నెల వేవుర । తోరహిశర్మ్యములు వఁదల కింపుమసిం
గారవపుఁదోఁ కఁ జనియెన్ । గారవమున చేరయాఁ కడునాట తమిన్.

సీ. మెదలెడు గంపుఁబుష్పదల పెఱరొదలచేఁ బొదలెపుగురివెంద పొదలుదూఱి
కలకలఁబల్కు చిల్కకొలంబులఁ జాలనలరు పొన్నలమూఁగి యేలరులాఱి
చెలఁగుచుఁ గిలకిలల్ గులుకు కోవెలలకు నలఁకువల్ గడపు జిన్నలకునడికి
నళలపేమరుని మన్ననలచేఁ జెన్నైన పొగడలకున దమ్ముఁ బొగడనరిగి
కలికిమొలదేఁటి కదుపులకలికియులికి। పెనలుగొనిమొదు చిన్నిగుంపెనలకేఁగి
మరలకానట్టి మెట్టతామరలు చిదిమి। తోఁటనాడుచు నెలఁతుకల్ నీటుమెఱసి.

ఉ. తొంగలిపుష్పఁదేనియలఁ దూకొనిమత్తిలి తుమ్మెదల్ పయిన్
బొంగుచు వ్రాలనొప్పెసఁగు పూఁచిన పొన్నఁగడంగి కాంచిమున్
మ్రింగిన యావిసంబు వెసమీఁదికిఁబిచ్చిలు వేఁడికంటియా
జంగమటంమహ్రమొక్కనొకబాన నెంతలు చూచినవ్వఁగన్.

క. వడిఁజనఁదనయుడుగుంగల । కడుఁగెంపుఁదనంబు పుడమిఁగ్రమ్మినఁదమినే
నాడితలిరువడియె ననిచుటఁ । దడవఁగనగి రొక్కకలికెఁ దారాడుచెలుల్

చ. మనుపొకచోటఁ దుమ్మెదలు మూఁగినమల్లెలు గోయఁబోవునం
జెనఁకువఁగుట్టినం గలుగు భీతుమది దొలఁకంగఁ గ్రమ్ముచుం
దన కడకంటి చూపుపయిఁ దాకొన గొజ్జఁగులంమఁ దేంట్లు వ్రా
లినవనిచేరనోడి యొకలేమకడుంగడఁ జోపుఁదమ్మిచేన్.

పంచచామరము. సరుల్ పెనంగొనంగ జిల్గుఁజన్నుఁగప్పుజాఱఁగాఁ
గురుల్ పెసన్నొసల్ పొసంగఁ గూడిచాలమీఱఁగాఁ
దరుల్ బెడఁకుచుండనాని తారసిల్లియేగి క్రొ
వ్విరుల్ గతించి కోసెనొర్తు వెంటఁజానలంటఁగాన్.

సీ. బొట్టుగు సేమావిఁ బొదలించె నొక్కర్తు చూచియుఁ బేనంటి సొబగుమీఱఁ
బొన్నఁ బ్రేంకణమును బూయించె నొక్కర్తు ... పుష్పనును చాటుకుఱఁగలింపఁ
బొగడతు గ్గుంకేళిఁ దగవిరుల్ గలిగించె నెమ్మిఁగిల్లుమిసి తన్నియునొకర్తు
కొసరివావిలిఁ గొండగోఁగును గనిపించె మూపొక్కఁ మాటోడి ముదితయోర్తు
క్రోవిఁబూవులు నిండించెఁ గొమ్మయోర్తు । కదసికూరిమితోఁ డుతఁ గాఁగిలించి
చనుపకంబునఁ గ్రొన్ననల్ దనియనించె। ముదిత యొక్కతె తనముద్దుమోముఁ జూపి

సుగంధి. చాలుఁజాలు నెంతకైనఁ జాలుమన్న గన్నెరుల్
కేలపూఁకేల గోలకేయు నింపులోనఁ బో
నేల తాళుమన్న నన్న నెట్టుకొట్టైనక్కటా
మేలుమేలు ముద్దగాల మెచ్చువచ్చె నామదిన్.

వ. అంతమఱియు నొక్కెడ.

క. చెలిశివయయ్యలూఁగఁగ | నలుకంజకరయున్ మొగంబు నలుకమెయిన్ జా
బిలిదించి దగులనెల్లయున్ | ములుకుల వెనుకకు తగడిమి త్రోపాటురహిన్.

తోటకము. పొలుపుల్ గనుఁగోవలపుల్ గొలుపన్ | దొలుదారు మెఱుంగులతో నెనయై
వలరాచెసిరుల్ వెలివారొకచోఁ | బలుపోగురికొందలపందిరిలోన్.

సీ. చిన్నారి పొన్నారి చిఱుతపాయంబులఁ జెంగునంచలఁ బెండ్లి చేసి చేసి
యొలజవ్వనపు మంపు గలిగించెంపునమించు చిలుకలఁ బావుప్పై జేర్చి చేర్చి
పూలతేనియలంకుఁ జాలాలి గోరువంక పిండు గొట్లూంబులఁ బెట్టి పెట్టి
కోవెలబాలింత కొమ్ములకిమ్ముగా నొనరించితగఁ బుగడోమియోమి
పల్లవులు మదేంటి చిన్నిపాపలకుఁ గలికి | పువ్వుఁదేనియ మగ్గులు పోసి పోసి.
కడలుకొను వేడుకలతోడఁ బడఁతులందు | వెతలి వెండియు నొకచోట విరులు నిదిమి.

రగడ. మావులు దగు మగుమావుంకిరవులు | తావులకును గడుతావుల విరువులు
కోవులె మదిఁగైకోవులె కన్నియు | మోవులు పగడపు మోవుంబు వన్నియ
గుంపెనలకుఁ గాఁగు పెనలేటికి | లంపులు విరుల తలంపులు బోఁటికి
మానుప మ్మోనుగు మానుప నేమగు | కానక పూవులు కానికయోఁదగు
వేలిపువ్వులు వేలిజాజెసుఁ | గానవె మొప్పులు గానవెమిజెసఁ
బాగడ్డమాటికిఁ బాగడ నెచ్చెలి | మొగలివిగుల్ పూ మొగలివెనెచ్చెలి
రంతేటికి గోరంతే మల్లెల | వంతులు కా సెవంతులఁ జెల్లెల
చమపకములు గొనఁ జమనేమాటికి | వనవిల్లుని మన్నన గంమేటికి
నెమ్మినుండియా నెమ్మికివదరెసుఁ | గొమ్మాపొన్నలు గొమ్మాపదరెదుఁ
జాలంజాలని జాలవెయియావిరి | గోలయిచ్చు బరిగోలదెవావిరి
మారేటికిఁ బులుతూతేయిటికిఁ జన | గోరంటలకొన గోరంటవెనన
విరిగిపయింగడు విరిగిరిబానలు | విరులు గలుగుత్రొవ్విరిబావానలు
దమ్ములుదిగిరె మందమ్ముల పేరటు | నెమ్ముఁగొనందగ నెమ్మెంపురిటు
రాకు నెలంత పరాకు నసమ్మకు | మాకుల దేమంటి మాకెఁకఁజిమ్మకు
మబ్బెందలె మాకబ్బెందలె చెలి | గుబ్బెతయదియా గుబ్బెతగన్నలి.

కాఱసికేయొడి కాఱవ్రుంగింకను । నేరముమాకిది నేరముబొంకను
నీడకుఁజెలిరాకీడకుఁగోయఁగ । నాడకురా విడనాడకుపాయఁగఁ
బనసలపైఁబూఁబనసల్ గనుఁగొను । పనుపడ్డవి మరుపనులౌనవియును
మరువముచెలి నామరువములోయను । కలువో విరులక్కలువోఁగోయను
మాటకుమూరకమాటకువత్తురె । బోటులుమటిమీ బోటులుమెత్తురె
యనుచుఁదగిలి సయ్యాటలఁబాడుచు । ననవిలుకాని వినంగొనియాడుచు.

వ. ఇట్లు సీటుమొఱసి తోఁటలనాడు బోటులాటసాలించి.

క. కప్పంగొప్పులఁజన్నుం । గప్పులమొగముల నాడల్లఁ గప్పినమెఱుఁగుం
బుప్పొడివిదిరిచికొనిమటి.। యప్పుడఁతుక లరిగిక్రపసఁటులంచెంతన్.

సీ. పువ్వుఁదేనియకాల్వ పొంత పొన్నలలోనఁ బాలుపొందు చెంగల్వ కొలనిదరిని
బూచిన చనుపకంబులు చుట్టివచ్చిన గురివెందతీవ పందిరులయందుఁ
జలువలనెలవులై యలరారు నెలతాల తిన్నియల్ పన్నీటి తేటనలికి
విరివిల్తు నతనిదేవేరిఁగస్తురిఁ దమ్మి తేకుపైవ్రాసి గుఱించినిలిపి
కమ్మవిరినీట జలకంబుగానుగూర్చి । నగవుముత్యాల తొడవులు దగనమర్చి
కలికిక్రొన్నన పాదబాసికములుచేర్చి । సిరులనాదరించుమను పెండ్లిసేయుచుండ.

గీ. నాలిగాడ్పును కాలరిమోలినరిగి । వారివేనలి విరులనింపారుతావు
తెల్లఁగానుకగానిచ్చి తొలమిఁబిలువ । నచటవేఁటాడుచున్న యయ్యాలివచ్చి.

క. తెలిమొగులలోన వెలిఁగెడు । తొలుకారుమెఱుంగు పగిదిఁదోరపుటొజ్జల్
దులకించు నాటతమిచే । నలరుంబొదవెడలివచ్చు నలశర్మిష్ఠన్.

వ. కాంచి యగ్గుబ్బెత సోయగంబున కబ్బురపడి యబ్బలియుండు తనలోన.

సీ. తమ్ములు చక్కలు తాఁబేళ్లు మరుపాదుల్ పసిఁడియనంటులు నిసుకతిప్ప
సుడిచదల్ బంగారు కడనలుఁదీవియల్ చివురుచిందంబు పసిండియద్ద
మొలుతలిర్వాన్నెల మొల్ల మొగ్గలు నువ్వుఁ బువ్వామిబునన దూపులును విండ్లు
సరతొగదొరసోగ సిరిబ్రాఁతచెలువముల్ రహిమించు జేజేల రాచతాలు
నివిగదా పోలికలు చూడనింతులందు । నౌడలియొప్పులు గొనియాడుచున్న మొదల
నవిబెడంగుగ నీచాన యందుసాటి । సేయవచ్చిన నేటికిసిగ్గుగాదె.

గీ. మరునియురులన్నఁదగి తేఁటి సిరులవఱలు । తెలివకురులకు సరిరామిదిట్టఁగాక
కడిమిఁదమపెంపువోఁబూరిగలవనేల । రహియటన్ వేలుపులరాచ్ఛరాలకెల్ల.

క. మరుఁడరనెలకడదాచిన । విరిదూపును నల్లచెఱకు విండ్లును బలెనే
పొలుపలరు చేరిచుక్కయు । నరుదగు కనుబొమలు మిగుల నతివకునమరెన్.

క. నెలఁతుక కన్నులనఁగాఁ । బొలుపగు నీలంపు వెలుఁగు మేపుఁబులుఁగులు తమిచేఁ
గొలఁదిరొయి జంగకతని వె । న్నెల గ్రక్కెను నవఁగ నెసఁగు నాణెము నగవుల్.
క. తమ్ములఁబూవిల్తుని క్రొ । త్తమ్ములఁ జేకొని గొనక యడకించుఁగడుక్
గొమ్మనిడువాలుఁ గన్నులుఁ । గ్రొమ్మించులు గలిగిపొల్చు గులికెడుచూపుల్.
గీ. మెలుచఁదమ తామరయైన సంపెంగవిరిని । గెలిచెనని ముక్కు నిరుగడఁ గొలిచియుండె
త్రుళ్ళియాడెడు తుమ్మెదపిల్లలనఁగఁ । బొలుచు నెలఁతుక చూపులు చెలువమమర.
గీ. కప్పురము పాములోపలఁ గరము సరది । నాటి వెన్నెలయును తేటనీటఁ దడప
మొనలు చూపిన ముత్యాలమొలకనఁగ । నారపుతోడుతఁ జెలిపలువరుస దనరె.
క. లలిఁబంచ దారలోపలఁ । దిలకింపఁగ నంది జుంటితేనియలుకడుక్
జిలుకఁగ జెరిగిన పగడపుఁ । దలిరనఁగా నతివ పెదవి తగుఁ గొనియాడన్.
తరలము. చిలువ కెంపుమొకంబు చెట్టని చెప్పనొంపురుకల్లయా
పోలఁతిన్నెమ్మొగము గడంకను బోలఁజాలక నెమ్మదిన్ 25460 25.3.73.
గలఁగి మక్కులరాయుఁ డెంతయుఁ గంది వెల్వెలఁబాఱెఁగా
కలరు విల్తుని మేనమామగు నయ్యకాకొదగల్గునే.
గీ. చెలువమెడ తుంట విల్తుని సింధమరయ । నంముఁరుగ దైపైఁ సకుందనంపు
సరులు పూఁబోఁడి చేతులు చాలనరయఁ । గాకయుండిన నీగరగరిక గలదె.
చ. చెలిను రుకన్ గడున్ దొరయ సేమముతో నెలకుండఁగ గ్గెర
వ్వాలి మలయల్లువానితల బాడని పువ్వుము నిచ్చ నేమునీ
నెలఁతుక చేతులన్ బడిన నేరదంబగు వేల్పుఁ హాల్పున
ర్మిలి ననిచేగ నమ్మొగలి రేకులనం దగువాఁడి గోళ్ళు గన్.
గీ. అతివ చన్నులు జక్కవలగుట కేమి । సందియంబింక దండల చాయ నిగిడి
రెక్కలై యెండ సొంపు సంబక్కటిల్లి । వలిపపయ్యెద యరు చిన్ని పానుదగుల.
క. గరగరికని చ్చగలుగక । బురుదంగలఁగుటయు కాకపొలుపలరఁగాఁ దా
మర మొగ్గల పేరిటి తా । మరమొగ్గలు పోలఁగలవె మగువ చనుఁగవన్.
క. బంగారుఁ జీవయుంబలె । నంగునందగు పొలఁతి మేన నారు దనర్చున్
బొంగారు మెఱుఁగులోపలి । సింగారపు మిసిమి గ్రమ్ము జీరయపోలెన్.
చ. మూసువునఁ దమ్మిచూలి మదిముందర రెజిలిగిన యట్లు నేర్పుతోఁ
దరులను మైపడి పెట్టిలను దానెతిరంబుగ నుంచెఁగాక యే
తిరవున నిల్చు టెనిదగు వ్రేఁకపు గుబ్బల వ్రేఁగునన్ జదల్
దొరసిన యట్టి నెన్నడుము తొరపు నల్వ కడంకఁ మెచ్చరిన్.

క. ఏనయి సుతఁ దిప్పయని చె । ప్పిన నేమనవచ్చుఁ జెలియ పిలుఁదుం బలెఁ గా
నునొప్పెయది యిటువలెఁ గడుఁ । దన్నుపో కాదనరు దానిఁ దద్దయుఁ గడఁకన్.

క. పలు దెఱఁగుల్ఁ దమనేరుపు । కొలఁదిన్ నెఱజాణలెల్లఁ గొనియాడిన ని
య్యా నాగ మెఱుఁగుఁ దొడలన్ । దేల్చె దైనమున నంటి తరఁపోలన్.

క. తలఁకకు మదుని యేకతమునఁ । బలికిన మొఱవెట్టునపుడె పరికింపంగాఁ
బొలఁతుక చిఱుఁదొడలంగా । శిలువోలమిడాఁగి వెఱచి లెక్కింపంగన్.

మ. తమకుం బోలికలైన వేయను మదిం దాఁ జేళ్లఁ దామల్కతో
నెమకన్ నీళ్లలో నింగియున్నవన నెంతే నొప్పనున్ గోళ్లనం
దములై మీ తెఱఁగు తెల్లడాలు గమిలోనన్ గొమ్మ మీఁ గాళ్లు చూ
చి మదిన్ జూడఁగ కీని సాటిగలదే చెప్పంగ నెచ్చోటనున్.

వ. అని యిట్లు నెమ్మది నక్రమసోయగంబులు కైవారంబులు సేయుచున్నంత.

సీ. బలుమించు తలమించు నలిమించు సిరిఁ బొల్చు మేచాయ విరులసంపెంగలఁ జేయ
నెఱతీరు బలుమాటు లలిగేరు నెమ్మోము చెలఁగి తమ్ములను దమ్ములను జేయ
జగడాలఁ బగడాల నగుడాలుగల మోవి చెందమ్మి రేకులఁ జివురుసేయఁ
గరము చీఁకటి గప్పు కప్పు వేనలి యొప్పు తేఁటులఁ గొంకవింత నీటుసేయ
నలువ జగములఁ గలిగిన పొలుపు గరఁచి । యొంచు వెన్నెల కరువులో నించి యతివ
గాఁ దలంచంగఁ బోలు నీ కలికి నవుర । యనఁగ నటవచ్చె నద్దేవయానఁ గాంచి.

వ. మున్ను నెన్నెలంత నెఱింగియు నెఱుంగని వాఁడపోలెఁ జక్కఁదనంబునకు నిక్కయగు
శర్మిష్ఠఁ దెలియవలసి యక్కొమ్మ కిట్లనియె.

క. పలుమాఱు నిందువత్తుము । తొలుత నినుం జూచి యెఱుఁగఁ దొయ్యలి నీకున్
గొలమెయ్యది పేరెయ్యది । యలకొమ్మయు నీవునేమి యగుదురు తావిన్.

వ. అనవుడు.

సీ. మున్ను నన్నెఱుఁగుదు విన్నాతి వృషపర్వుఁ డనుతోలు వేల్పురాయని కొమార్తె
శర్మిష్ఠ నాఁగ నీచాన నన్నలనాఁడు నీటఁ ద్రొబ్బించిన నెలఁత గాదె
నాఁటి తప్పునకు నీనన్ బోఁడ్లతో నాకు వరవుడై యున్న దీవాలుఁ గంటి
ననుఁ బెండ్లియాడి మన్ననదీని లోనుగాఁ గల నెలఁతుక లూడిగములు సేయఁ
గడలిఁ బుట్టిన పొలఁతుకల్ కదిసి కొలువ । వెలయు నలవేయుగళ్ళ వేల్పువోలెఁ
బెంపుతో నిచ్చఁగడలేని సొంపు మెఱయఁ । బడమినాలో డిసవతిగా నడుపవయ్య.

వ. నావుడు నతం డిట్లనియె.

సీ. చెలియ నీచకన్నియల నేలవేలుపుల్ । తగిలి పెండ్లియాడఁదగవు గాక
పుడమి నేలవేల్పు ప్రభ్వఁ బోఁడుల రాజు । తెలిమిఁ బెండ్లియాడఁ దలఁపఁదగునె.

క. అనిపలుకు ద్రాచవేలుపుఁ । గనుఁగొని చెలువగవు మోముఁ గమ్మందమ్మిన్
దనరఁగ నచ్చెడియయి । ట్లనియెన్ మదిలోనఁ గోర్కులనయము పొదలన్.

తరల. కడఁగి విన్నవెలుంగు దాఁ గుతిగాఁగ నబ్బలుగ నలో
నడలుచున్న ననుంగనుంగొని యప్పుడర్మిలి నూతిలో
వెడలఁదీయుచుఁ గేలువట్టితివేకదా యిఁకఁ బెండ్లికిం
గడమ తెల్లను సొంపులింతయు కాక మీర తెలుగంరే.

క. చదువులకు నాజ్ఞయయికడుఁ । బాదఫిననాయయ్యపొత్తుపుఁ గూర్పరి చే
నిదితగ ననిపించెదనా । మదిలోపల నీకు నింతమనికతమున్నన్.

వ. అనవుడు.

క. అట్టేని పెండ్లియయిచే । పట్టెదనిన్ననుడుఁ బొంగిపడఁతుక సోఁకుం
బట్టపుటాజ్ఞలనటుకు । న్నట్టనఁ బిలిపించె నతఁడు నెలదాల్పుబలేన్.

చ. చనుదేరంగనిమింటి మాఁకము నిచ్చల్ పోవు మజ్జారెయా
వినుద్రోవన్ నడయాడకేల యిటన్ వచ్చెనో యబ్బురం
బనఁగన్నుల్ మిఱుమిట్లుగొల్ప మెయిచాయల్ గాయని రెండలన్
దనయున్నట్లుగఁ జేరవచ్చునతనిన్ దౌదవ్వులన్ జూచుచున్.

క. వడిఁబుడమి తేఁడు వలెవా । టిడుకొన్న పసిండిపాఁత్ర నెసఁగెడు వలువన్
నడుము బిగియించుకొనమతి । యడుగులపైవ్రాలి లేచి యతఁడును దానున్.

క. చనుదెంచియిపుడు గ్రమ్మెడు । చనుపకము లోని మావిచక్కిండగు గ్రొ
న్ననచప్పరంబులోపలఁ । దనరెడుకప్పురపుజగతిఁ దమిపున్నరేడున్.

క. నెమ్మనిఁ గూరిమి చెలులగు । కొమ్మలు వేవురును గొలువఁ గ్రొమ్మించులలో
నిమ్మగు లేనెయ్యంబలె । నమ్మెయిఁ దవచ్చి దేవయానకడకున్.

గీ. మ్రొక్కి లేచి కేలు మోడ్చుచుఁ దనచంద । మెల్లఁ జెప్పి యయ్యయాతిఁ జూపి
తలఁచిచూడ నన్న తగులైతిఁగావునఁ । జెమితితఁడె నాకు వినుము తండ్రి.

ఉ. ఈపరిబోఁడి నైకొను మిదేటికి సందియ మంచుఁ గూరిమిన్
దేవరయ్యాన్తతిచ్చిన మదిన్ దులకింపుచుఁ బెండ్లియాడెనన్
జావలరాజునన్నును దిరంబుగ సొంపునఁ బెంపుమీఱఁగాఁ
గావునఁ గూఁతుఁ గావలసి కాదనకీ చనువియ్యఁ గాఁదగున్.

గీ. ఇతనికీయక మదిలోన నెంచనన్న । నాతలకొసంగఁదలంచిన నాకతనము
తగినప్పుడయిన కెన్నఁ జందములనైన । గొడలుదొఱఁగుచు నిపుడ నీయడుగులానం.

క. అని తెగువఁబల్కుకు కూఁతును । గనుఁగొని మదిలోనఁ గూర్మి గడలుకొనంగాఁ
దనరి సుతఁడియ్యకొనఁగ యోక్ । దనతలఁపునఁగ మునిమాట తలపోసి వెసన్.

వ. ఇట్లియ్యకొని రాకాసియొజ్జ తనపజ్జనున్న యయాతిఁజూచి నీకు నిద్దేవయానం
జేకొనవచ్చునని యొడఁబఱచి యారాజునంగూఁతును దోడ్కొని వీటికిం జను
దెంచునప్పుడు వృషపర్వుండెదురువచ్చి తననగర విడిదిసేయుటయు నతండు.

సీ. పదియాఱువన్నెల బంగారునునుజేసి పనిగడియార మప్పరిగగడచి
దురములోఁ దెఱఁగంటి దొరనుగెల్చిననాఁటి కతలువ్రాసినతొట్టికట్లుదాఁటి
కేరాచపాలఁ గూర్చిన రచ్చపట్టులో రహిఁబాడు పాటల రవలియరసి
తలపురాగనైలసంతనచేసినట్టిపెక్ జగతిపై ముత్యాల చవికెనొసటఁ
దమ్మికెంపులుగట్టినతావులందు । వారువమునిల్పి తనవెంట వచ్చినట్టి
మన్నెవారల ననుపుచు నున్నయెడను । జెంతవృషపర్వుఁడప్పుడు చేరనరిగి.

మ. ప్పాలుపోకప్రపనల్లు కస్తురిమెక బుల్ మేలిజవ్వాది పి
ల్లులు రాచిల్కలు మానికంబులును జిల్గుల్ మంచి ముత్యాల పే
రులు మేల్ బోగపుఁ గెంబులుల్ పసిఁడిచేరుల్ పల్లకుల్ లోనుగా
నులుపా చేసె యయాతికిందలఁపులోనుప్పొంగుచుం గూర్మితోన్.

వ. మఱియును.

సీ. జేజేలదొరప్రోలు చెఱవట్టి తెచ్చిన పాలివోనియచ్చర పువ్వుఁబోండ్లఁ
దామరచెలిపట్టి తావుగోల్లాడఁగాఁ దగులుపడ్డట్టి యేనుఁగులగముల
ననిగెల్చి నీటిరాయని వీడు చూఱాడి వ్రాలికైకొన్నట్టి వారువములు
నిగుడిజక్కులతేని నేలవెల్లదోఁచఁగాఁగలిగిన వేల్పురాకంటు సరులు
కోట్లకొలఁదులు బంగారుకొలువుసాల । ముంగలను నిల్పి మదిలోనఁ జెంగలించి
చేరికానుకచేసినఁ జిత్తగించి । యుడుగరలనందివృషపర్వు విడిదికనిపి.

క. తేజీడిగితనయంతటి । రాజులు మేలప్పయనుచు రాఁగాఁ జనితాఁ
దేజానను మేడలోపలి । జాజులచప్పరములో నెసంగుచునుండెన్.

గీ. అంతరక్కసియొజ్జ ధ్యానానతిచ్చి । పంపవృషపర్వుఁడప్పుడు సొంపుమీఱయఁ
బలుచెలింగులఁ దనపాఱుపత్యకాండ్ర । చెలువముమీఱంగ వీరసైనెసేయఁ బనుప.

సీ. అలవలరాజుచేతి యలరమ్ములనందగు లేమి చెల్వపుం
బొలఁతుల మోముఁ దామరలఁబోలనిసిగ్గున వీఁగిపెక్కురూ

పురంజనిహారివారుల పొంతలఁజేరిన నిండుఁజందమా
మలవలెమీఱెఁగుబ్బలమదాగదోరణముల్ బెడంగుగా.

క. గంధప్రసూనకుంకుమ । సంకులమై బాల చలువచప్పరములుగా
బొందింపగ్రమ్మెచీకటి । మందటిలెన్ మేలుకట్లుమానికములచేన్.

సీ. ఏదారఁజూచిన మేదించుజవ్వాది బురదతో గోడలుపూయువారు
నెందుఁజూచినఁ బ్రాంతతోరణాల్ నెత్తమ్మికెంపులగిసెల్ దార్చువారు
నేవీధిఁజూచినఁ దావులుప్పొంగఁగ విరులచేఁబందిళ్లు వేయువారు
నెతిన్నెఁజూచిన సంభ్రమించగుపట్లు నిండక్రొంబుగ్గి మ్రుగ్గువారు
నెచటఁజూచిన నానాటిగానే పెంచి । పెద్దముత్యాలముగ్గులు పెట్టువారు
నెంతుఁబగడపుమెఱుఁగులెత్తువారు । నైరిపీటపగలిగినవారలెల్ల.

వ. అప్పుడు.

ఉ. ఎల్లి యశోకటాజ్ఞయుతఁ దెప్పునఁజేయును గూడముపై డ్లియం
చల్లనఁ బెండ్లిపల్లెరములందుతగంధముఁబూలుఁబచ్చఁబ్రాల్
ఖల్లుగనించిపాలుతలు పేరటముల్ దగఁజెప్పివీటిలో
నెల్లెడఁ బ్రస్తరం బొసఁగిరింపుగ వాయిదముల్ చెలంగఁగన్.

మ. వరుసన్ శుక్రుఁడు నాఁడు వేగఁ దన చెల్వన్ జూచియో కన్నెకున్
దొరయౌ రూప్రను బాయమున్ గలిమి చెన్నొందంగల్గునీ నేల తేఁ
జొరుదైకెక్కఁదలంచినట్లు యెడసేయంబోలు నేయి కనే
ర్పరులౌ కొమ్మలఁబంపుమా తగుపనుల్ గావింపరాణింపఁగన్.

క. వివరింప నెడము లేదిఁక । సువిదకు సోబనపు జలకమొనరింపంగా
జవరాండ్రఁబనుపు మనవుడు । బువుబోఁడియు నలరితగినపొలఁతులఁబనిచెన్.

క. పనిచినఁగొండలు నెలఁతలు । పనిచినసంతసముతోడ నగవుదొలంకన్
జనియుదిరి పెండ్లికొడుకుల । పని మెరవడి నలరుగరుడపచ్చలచవికెన్.

చ. కలికియొకర్తు చేఁదుడువఁ గస్తురిచే నరఁగల్కె నొక్కతె పై
దలి యొకకొత్తమముత్తెములు దార్చెను మ్రుగ్గుగ నొర్తు పెట్టెఁగెం
పులపని పెండ్లిపీట యొక బోటియు బంగరుచేలవైచె నొ
ర్తులలి నిదేవయానఁ దగఁదోడ్కొనివచ్చెను వేడ్కతో నెసన్.

సీ. కొప్పుమెల్లనవిచ్చి కురులు చిక్కుడలించి తలయంటె నేర్పుతోఁ బొలఁతియొర్తు
పెసప్రతోఁ గూడఁగ ప్రమచాలమేదించినలుఁగుపట్టెను గూర్మి నెలఁతయొర్తు
మిరిచితావులుగ్రమ్మ మంచిగందమ్మున నటకలియిడి యొకదొయ్యలియొకర్తు

బంగారుబిందెలఁబన్నీరుఁగుల్కుచు జలకమార్చిరి కొందఱలరుఁబోఁడ్లు
నలిపసపాడఁదలయొత్తెఁ జెలియొకర్తు । కదిసి చెంగావినువ్వల్వఁ గట్టెనొకతె
నెఱులు నేర్పునఁ దడియార్చె నంతయోర్తు । చెంగఁ గీజాజులు వేనలిఁ జెరివెనొకతె.

సీ. మట్టెలుఁ బిల్లాండ్లు మణిపీఠమద్దియ లెలమిఁ దొడిగెఁ దాస్యాలియొకర్తు
గంటలమొలనూలు కడిఁదియొడ్డాణంబు నుంగరంబులు వెట్టె సుఖిదయోర్తు
ముత్యాలపేరులు మొగపుఁదీఁగెయు సన్నసరములు గీలించె జాణయోర్తు
పచ్చలకడియముల్ బంగారుగాజులుఁ బదకముల్ సవరించె ముదితయోర్తు
తమ్మికెంపుల పెంజులకమ్మదోయి । చేరుచుక్కయు నుంగరచెవులపువ్వులు
బవిరలును గొప్పువలయును బడఁతియోర్తు । దిద్దెఁ గస్తురి నామంబు దీర్చియోర్తు

క. పోలఁతి మొగముం బోలుదునని । మలయంగా నిండుఁ జందమామను వడిఁదో
య్యాలి కడకుఁబట్టి తెచ్చెనా । యలరుచు నననొకతె నిలువుటద్దము నిలిపెన్.

క. కారుమెఱుంగన మరుడే । వేరియుఁ దాననఁగఁ బైఁడి పిండదండన బం
గారపుబొమ్మం గాసిం । గారంబున దేవయానకడఁ జెలువొందెన్.

వ. అంతనక్కడ.

సీ. పచ్చలపని నొప్పు పైఁడిముక్కాలిపీట యిడియె వేడుకతోడ నింతియొకతె
కైదండలిచ్చి రాకలువరాయనిఁ దెచ్చి యందుమీఁదట నుంచె నతివయోర్తు
సన తెచ్చుటను లేని చౌకట్టుపోఁగులు తిగిచెఁ గొల్కులెడల్చి మగువయోర్తు
కడుమించు డాకేలగండపెండేరంబు మెల్లన వదలించె మెలఁతయొకతె
వచ్చిసికజాజిసరములు విచ్చెనొకతె । కంటసరులును ముత్యాలకడియములును
బదకములులోను గాఁగలబలుపుసొమ్ము । లొయ్యనొయ్యన సడలించె నువిదయోర్తు.

క. నెలవంటి మొగము చెమ్మట । మొలకలఁ దగఁ గొనువణఁక ముంగురులాడన్
దలయంటెనొకతె తేఁకిఁ । గలపంబునఁ జేసి తావిగట్టిననూనెన్.

క. సరిచేతోడవులు మోయఁగ । సరగ నెఱులు దువ్వి మస్తసరసందము గా
సిరిగందపు టటకలియిడె । విరిబోఁడియొకర్తు రాచవేలుపుదొరకున్.

చ. జలకములందు లేవనుచు సందియ మొప్పఁగ నూరకన్నఁ బై
దలినిగికాకికన్ నగూపఁ దామరకంటియొకర్తు తేటవె
న్నెల పటికంపుబిందియల నించిన గొజ్జఁగిపూవునీటిచేఁ
దలగడిగెన్ యయాతికి నెదంగడు సంతసముల్లసిల్లఁగన్.

వ. అప్పుడు.

క. ఎలనాగయొకతె దలిమపు । వలిపంబులుగట్టనిచ్చె వడినడుగులఁ జా
వలుదొడిగెనొకతె యొక్కతె । తలఁబావడ యొత్తిగిలి తడియార్చెఁ దగన్.
సీ. నిలువుటద్దంబొకతెలఁత చూపఁగనొక్కతె క్రొన్నెలనామంబు గోరఁదీర్చెఁ
గలికియొక్కతె రావ కల్వరాయనిమేనఁ గలపంబు చేసినగందమలఁదెఁ
జానయొక్కర్తుక చనుపకంబులసరుల్ ఒంగులువారఁగ సికనమర్చెఁ
జెలువయొక్కతె గప్పెఁగలికి రాయంచచుబంగారు చెఱఁగులపచ్చడంబు
పరగవెలలేని చౌకట్లుబన్నసరులుఁ । బసిమినొప్పారుపచ్చల పతకములును
గండపెండేరములులోనుగాఁగఁగలుగు । సొమ్ములొకయింతి గైసేసె సొంపు మెఱయ.
క. ఎడలేదు లగనమనుచున్ । బడిబడిఁబిలువంగ నపుడు బలువాయిదముల్
గడలు కొనంగానచ్చర । పడఁతులదవళములు పెండ్లిపాటలు సెలఁగన్.
క. తెలి రేయుఁగుప్పెఁబన్నిన । యలరుంజప్పరములోన నతివలు వీచో
పులు వివటేఁడు రెండవ । వలరాయని పగిదివచ్చివాకిటదిగియెన్.
గీ. కలికియొక్కతె మగమానికములగిండి । నించిపన్నీరు వోయఁగా నేలతేని
యడుగుఁదమ్ములుగడిగెఁ దొయ్యలియొకర్తు । తుడిచె నెలగావి పయ్యెదతుదఁ జెల్లఁగ.
ఉ. కారుమెఱుంగులందెగడు కైప్రననొప్పు నెలంతలంతబం
గారపుఁ బళ్లెరంబులవగన్ నునుముత్తెపుముగ్గులోన నిం
పారెడు కెంపుదివ్వియల నందపుఁ గెందొవవుల్ చెలంగఁగా
నారతులిచ్చి రప్పుడు యయాతికి లేనగవొప్ప దృష్టికిన్.
ఉ. తామరకెంపులంతటను దాచినముక్కలి పీటమీఁదటన్
గోమలులంతఁ బెండ్లికొడుకుం దగనుంచినఁ బొల్పుమీఱఁగా
బ్రామినుకుందెఱంగునను రక్కసియొజ్జయొసంగెఁ గూఁతునున్
గోమునఁబెంచుకోర్కి సమకూరుటకుం దనబాస మెచ్చఁగన్.
సీ. అలనాఁడు జగములు గెలిపించినను మెచ్చి తారకుండిచ్చిన వారువములు
కనిపైఁడికంటి రాకాసితేఁడిచ్చిన పాపమేపుడుపచ్చ పతకములును
శివితోఁగొడుకుపెండ్లికిఁ బిల్వనరుదెంచి బలితెచ్చి యిచ్చినబన్నసరము
తనకువేలుపుతేఁడు తలఁకి కానుకసేయ వృషపర్వుఁడిచ్చిన వెలఁదిపిండు
నేమి సేయించునోయని రొదఁగలంగి । కడలియంపిన బల్మానిక్యములు మఱియు
మామయల్లునకిచ్చె గారాము మెఱయ । హెచ్చుసొంపునఁ గూఁతును నిచ్చునపుడు.
వ. అంత్యనిట్లు కావించి తెరమఱుంగుననప్పడమిఱేని ననిచిననుచుతమిం దనకూఁతుం
దోడితేర శుక్రుం డువనుచుటయు.

సీ. ఉఱుఁగుఁదమ్ములచాయ పుడమియొత్తకయుండఁ జిగురుమించిన తీవఁ జెలువమహా
ముదితయొకర్తు పర్యేద చెఱఁగున సారె చెక్కుటద్దంబుల చెమటదుడువ
మోమువంపఁగ జాఱుముత్యాలపాపటఁ సకియొకర్తు పలుమాఱు చక్కనిడఁగ
వాఁచ్చఁ గప్పపల్వరుస చీఁకటి గ్రమ్మ మరియొకర్తు తెలనాకు మడిచి యొసఁగఁ
గలికికన్నుల చూపులు గ్రమ్మికొనుచు । నగుడఁ బటికంపుటాకట్టు నేలయల్ల
నలరుకస్తురినాటిన యట్లు గాఁగ । దెలివిఁజరుఁదెంచెఁ గడునానదేవయాన.

వ. ఇట్లువచ్చి నతెఱవం దెరవఱుంగుననిడి తగు తెఱఁగులు గావించిన పిదప నత్తెఱ
దిగిచిన సమయంబున.

గీ. తాళిగట్టెడు పుడెతలిరాకుఁ బోఁడికిఁ । బుడమిఱేఁడు వేడ్కఁ గడలు కొనఁగఁ
దనరు పెక్కువాయిదమ్ముల క్రేఁతలు । చెలఁగి ముజ్జగములు చెవులుసుపలుప.

క. చెలియొకతె యెత్తిపట్టినఁ । దలిరాకుఁబోఁడి తేనితల ముత్తియ ప్రం
దలఁ బ్రాలు వోసినతుదన్ । నెలఁతుకతలఁ బ్రాలువోసె నేర్పుదలిర్పన్.

మ. నలిఁగెందమ్ములచాయ కెంపుఁ బలెన్ రంజిల్లు నమ్ముత్తియం
బులు రాపాడుచు దోయిలింపుచును మోముం జంద్రున్ నవ్వు వె
న్నెల లల్లల్లనసోఁకఁ గానుమిగులన్నిక్కంగ నాక్కమ్మడిన్.
దలఁ బ్రాల్ వోసె నెలఁత రాచనెలకున్ దార్కొన్న కోర్కొందగన్.

గీ. మించుమీఁది పెద్ద మంచుతుంపరలన । మగువ వేనిమీఁదదిగఁ గజాఱి
నలరి పుడమి ఱేఁడు నాఁదలఁదగు ముత్తి । యంపుఁ బ్రాలు నించె సొంపు మెఱయ.

క. పొల్పఁ గొలిమిక్కటెఱఁగున । వేల్పించిన పిదప రాచవిరివిఁటిదొరన్
వేల్పులకున్ మ్రొక్కించిరి । పొల్పడి యలపెండ్లికూఁతు సజ్జనకడఁకన్.

క. తగఁ బ్రాకెనయును దీటిచి । నగవుల పనులైన వెనుక నాలవనాఁడో
ప్పుగ నాగవల్లి సేయఁగఁ । బగడవుటుప్పిగలోనఁ బడఁతుక లెల్లన్.

సీ. చెలఁగుచు మంచిపచ్చలు దెచ్చి మేల్చి దట్టముగాఁ గ్రుచ్చి తాచితాచి
వెన్నెలల్ వెదచల్లు వెండిముత్తియములు నేర్పుతోఁ గ్రేవల నించి నించి
యచటెల్లబలుగా విసద్దినట్లుగఁ జేయు నెఱిమించు కెంపుల నెఱపి నెఱపి
చెంతదివ్వెలఁ బోని చీఁకట్లు వెదచల్లు తెఱగంటిరాల్ వాలఁదీర్చి తీర్చి
రమణమీఱఁగ గోమేధికములు చాలఁ । జెలువమొప్పారనంచులఁ జేర్చిజేర్చి
కొలఁకునైదువ చిలుకలకొలుకులపుడు । పాలుపుదీర్చిరి మదిలోనఁ బాదలుతమిని.

మ. చెలిచన్నుంగవ బోలఁ జాలుననుచున్ జెందమ్మి పూమొగ్గలన్
జెలువల్ కిన్కను గట్టివేసిరనఁ గాఁ జెన్నొందుచున్నాల్గు వం

కలశపుఁ బొంగుచుఁ బూజకుండలలరేకన్ గైకొంది యామీఁద గాఁ
గలయంజుట్టిన నూలితోడ దివియల్ గన్పట్టుచున్ జుట్టిరాన్.

చ. నెలఁతుకలిట్లు ప్రోలుతగ నేర్పు చెలంగఁగఁ జేర్చితిచ్చి రా
చలువ వెలుంగు నిర్మితిఁ దగుచందములెల్ల సమర్చి పిమ్మటన్
గలువల చప్పరంబు కడఁ గట్టిన గొజ్జఁగి మేడలోపలన్
వలచిన కెంపుగోళ్ళసిరి మంచముపైనొగి నున్నతత్తలిన్.

క. తెలనాకులు బాగాలును । నలమిన పనిమిటులఁ గూర్చి రైదువరేలనా
గలకెల్ల నిడిరి విద్యు । మ్ములుదగ నప్పగమి తేఁడు ముదితయుఁగోడఁకన్.

వ. అయ్యెడ.

సీ. బుగులుకొంచు నుదావిదగ నామతించు కస్తురిజీని ప్రాంతల కప్పటములు
పసిమి మించులు మించు పదియాలు సన్నిగ బంగారు చెఱఁగుల పచ్చడములు
మొంగొంగులను ద్రేలుముత్యాలకుచ్చుల నలరసు చెంగావి వలిపములును
గఱిమాణికంబుల గముంతేటలను గూర్చిన మేలిపట్టంచు రెంటెములును
జెందిరపుఁగావు లంచలబందుకట్లు । జలుఁగు సన్నెలు మంజిల్లు పలుకచాలు
మొదలుగాఁగను జదివించిరదన వేఁ । యనుఁగులగు నేఁతే ల్లుయయాతిక ప్రభుడు.

చ. పొసఁగెడు వేలుపుప్పొదవుఁ బోలిన యాపుల నొక్క వేయిటిన్
బసిమిదనర్చు కుందనపుఁ బల్లకులన్ వెలలేని సొమ్ములన్
వెసఁగడుఁ గూర్మితోడఁ జదివించిన పిమ్మట గారవంబుతోఁ
బసుపునకిచ్చె నంత వృషపర్వుఁడు కొన్నెలాతుకింతికిన్.

వ. అప్పుడు శుక్రుండు.

క. అల్లునకిచ్చె సుబచ్చల । పల్లకియును దమ్మికెంపుఁ బతకపుజోడున్
జల్లుల సమకట్టులరన్ । బల్లించిన వారువమును బంగరుగొడుగున్.

క. జాలుకొను పెంపుతోఁ దగ । నీలాగున దగవు నడిపియుంపు దలిర్పన్
లోలోన నలరుచుఁ దనయ । లాలింగని శుక్రుఁడనియె నర్మిలితోడన్.

క. ఇలువడియుఁ జెలువుఁ గలిమియుఁ । గలవానికిఁ గన్నెనొసఁగఁగాఁ గోరుసుర
ట్టిలువడియుఁ జెలువుఁ గలిమియుఁ । గలవానికిఁ గన్నెనొసఁగఁగాంచితి మింతీ.

క. ఒండుకొఱతలేదు తూరుపు । కొండపయిం బ్రొద్దువొడిచె గోమ్మాయిఁక నే
డెండఁబడకుండఁ గూఁతుం । గొండికయనకంపవలయుఁ గూరిమి ననుడున్.

వ. అమ్ముదిత యుంపునదియై కూఁతుంగనుంగొని యిట్లనియె.

క. మగఁడేకాలందినినడపినఁ । దగనట్లేననీకుఁగాలఁది తామరవైరీ
వగిదిన్ నడపెదవో నీ । దగునేరుపు చూతమింక నలరుంబోఁడీ.

క. మగఁడేడుగడయుదేవర । మగువకు వేఱొండు లేదు మతిఁగావున న
మ్మగఁడో గిరంబుగుడువక । తగదింటికి నారగింపఁ దన వెట్టియెడన్.

చ. కినియక యర్థిలిన్ మగనికిం దగులైన యనుంగు లేగుదెంచి
చినఁ గడుఁ బెంపుసేయుఁదగుఁ జెచ్చెర నెమ్మది సంతసిల్లుచున్
తనబలఁగంబు నన్నలును దమ్ములులోనుగ వచ్చిరేని యున్
పెనిమిటి పంపు పెంపునను బ్రేముడిఁ జేయుట పాడి చెల్వకున్.

క. చొచ్చిన యింటికిఁ దగని । న్నిచ్చిన యింటికెనివన్నెయే చందమునన్
దెచ్చెదవో చూచెదఁగా । నిచ్చలు మనవంగడంబు నిన్నుంబొగడన్.

గీ. వినుము మగఁడేరి నేనియు మనుపఁగోరు
నలుగునట్లన చెలువయుఁ దలఁపవలయు
నన్న తమ్ముఁడు తండ్రి మామనుచుఁ గూర్చి
నొంటిపాటునఁ గూడి కూర్చుండఁ దగదు.

క. అవెన్నఁడు లచ్చియుబలె । దేవియు దేవరయుఁబోలెఁ దెలివిడలిర్పన్
నీవు నుమగఁడును బావుం । దావియనంగూడి మనుఁడు తరలని కూర్మిన్.

చ. పెనిమిటి దండుదాడిఁ జని పెంపునఁ గ్రమ్మఱు దాఁక వీడియం
బును సిరిగందమున్ విరులు ముట్టక యుండఁదగున్ బాలంతి తే
జనఁగడు నొప్పమట్టసపు సొమ్ములతోఁ గుఱుమాపు చీరతోఁ
దనకలికొప్పుతో మిగులఁదార్కొను ముత్తెపుసేసబొట్టుతోన్.

సీ. ఇది వేల్పురాయని యనుఁగు నెచ్చెలి సుమీ బత్తితోఁ గూర్చుకవత్తుగాని
ప్రొద్దుపట్టికినిది బోనకత్తియ సుమీ ప్రోదితోఁ దుత నడపుదువుగాని
పైదలియది గాద్పు దాదికూఁతురుసుమీ కూర్మియుప్పొంగ సాఁకుదువుగాని
యది పెంఁడిదొరరాణి యఁనుగుఁ జెల్లెలు సుమీ యువిద గారవము సేయుదువు గాని
యనుచు శర్మిష్ఠ యూడిగంబమరఁ జేయు । నలరుఁబోఁడ్లను వేర్వేఱ నప్పగించి
చెంతఁదలవంచుకొని తనచెలుల నడుమ । విన్నవైయున్న రక్కసికన్నెఁ జూపి.

క. ఇది పుట్టుబోగి దీనికిఁ । గొదవేమియు లేకయుండఁ గూర్చుకరమ్మీ
చెదరఁగఁ జూడక నీవలె । ముదితా కటుఁగూడ నీళ్లు మొదలగునెడలన్.

వ. అని యక్కుచందంబులు గూఁతునకుం జెప్పి పయనంబు సేయుటయును.

చ. దళముగఁ గల్వఱేకులతుదన్ దిగజాఱుహిమంబునట్లు కన్
గొలుకుల డిగ్గు నిరుగనిగుండె దిగుల్లనఁ దల్లి యిట్లనున్
జెలువను గేలు పమ్మలను జెక్కులు నొక్కుచుఁ గౌఁగిలించుచున్
మెఱవె వాలు మోముపయి విన్నదనంబు దొలంకుచుండఁగన్.

క. ఉల్లమున తగవ నేటికి । నెల్లుండియె పిల్వనంపనేతెంచెదు నా
తల్లి విగద నీతమ్ముఁడు । వల్లికయున్ దోడు రాఁగ మదినడలేలా.

ఉ. లచ్చియు రూపు వంగడము లావు పురాచటికంబు గౌరవం
బచ్చుగఁ గల్గి యిజ్జగము నేలెడు పిన్నటిఁ జెంది తర్లిలిన్
బిచ్చిలు సొంపుతోడ నినుఁ జెంచినమచ్చికఁ బాయలేక కా
నొచ్చెము లేదుగా తలఁపనొక్కటి యుంగన నీ తెఱంగునన్.

గీ. అనుచు గారవించి యనుఁగుఁ గూఁతు నదోడు । కొనుచుఁ జెలులుఁ దాను గొంతదవ్వు
వచ్చి యంతనిల్చి పచ్చలపల్లకి । లోనఁ గొమ్మనుంచి మేను నిమిరి.

క. ఉండుమనుమమ్ము క్రమ్మఱి । పొండనుని చెలులఁ దోడఁబుట్టువులగునీ
చందునిమార్గ్గని ననుపుము । నిండుగఁ దగనుండు నీవు నీ పెనిమిటితోన్.

క. అని పల్కి కూఁతుర్నంపెఁ । జనియెన్ శుక్రుని పొలంతి చానలుఁ దానున్
నునుపైఁడిగాలి చెఱఁగులఁ । బనుపడి యొడి జీనితో డిపల్లకి గదలన్.

వ. ఇట్లు గదలుటయు శుక్రుండు వెంటనరిగి యటమున్న వెడలివీడు విడిసియున్న యయా
తిం గనుంగొని యిట్లనియె.

క. ఏదియు నెఱుఁగదు ప్రోదిన్ । బోదునఁ జెరిగినది తేఁడ మొన్నటి దినమీ
పైదలి నేరముగలిగినఁ । గాదని తెలుపు నవుగాని కదునలుగకుమీ.

వ. అని యప్పగించిన శర్మిష్ఠం జూపి యిట్లనియె.

క. చెలువున నృపపర్వుండను । బలియుని గారాపుఁబట్టి పసిబిడ్డసుమీ
వలరాచపనులు వెలిగాఁ । గలిగిన సొంపులను నడపఁగాఁ దగు దీనిన్.

వ. అని చెప్పి యతండు నేయు గౌరవంబున సంతసిల్లి.

చ. పుడమిని గల్గుతేండ్లు తగఁబూనికఁ గానుకలిచ్చి నిచ్చనీ
యడుగులఁ ద్రాలఁగా జగములన్నియు నేలుచు వెండి పైఁడియుం
గొడుకులుఁ గూఁతులుం గలిగి గుత్తము లేనికపిండు పల్లకీల్
గొడుగులు నిచ్చలింట్లఁ గను గూరిమితో మను పెక్కులేండ్లొగిన్.

మ. అని దీవింపుచు శుక్రుఁడంతటను నెయ్యంబొప్పఁగాఁ గ్రమ్మఱెన్
జకరోయెన్ రాజును చేసులుం గడిఁది నిస్సానంబులున్ లోనుగాఁ

గన్నుజెక్కిల్ బలువాలిండంబులు చెంగటన్ వీచుచేరంగ నం
తను తానం గలవారలెల్లఁ గడఁకల్ దైవార నాక్రమ్మదిన్.

క. కలపడగలెత్తి కస్తురి । కలయంపులు చల్లి యాణిగల ముత్తెపుము
గ్గులు వెట్టి వీది వీదులఁ । గలయంగా మేలుకట్లు గట్టిరి వేడ్కన్.

చ. అగడటు చూడఁగా నమరె సందులఁ గ్రందుగఁగుందనంపుఁ జేన్
గురుఁజులమీఁదఁ దార్కొనిన క్రొత్తగు పుత్తడిబొమ్మలెల్లెడన్
సారిదిని తోసోబనపు సొంపు గనుంగొన వచ్చినట్టి యు
చ్చర పువుఁబోఁడ్ల చందమునఁ జక్కఁదనంబుల సొంపు పెంపునన్.

సీ. ఎడలేక యుంచంగ నిడిన తోరణములు పెల్లు పైఁ బడెడు కరుళ్ళుగాఁగఁ
దళమగాఁజెట్టిన తావి దూపపుఁ బొగల్ గుంపులై మెలఁగు మొగుళ్ళుగాఁగ
గములైన కలిమాకముల మేడలు లోనఁగలఁగిడాఁగినయట్టి మలలు గాఁగ
నెల్లప్పుడును పిక్కటిల్లు జేసుల మ్రోఁత రహిమించు తరఁగలరవలిగాఁగ
మేలిపటికంపుగోడలడాలు చాలఁ । జంపుతోఁ బర్వ తెలిసీటిసొంపుగాఁగఁ
బుడమిలోపల వేటొండు కడలివోలె । నెసఁగు నప్పీడు సిరిపుట్టిల్లు గాఁగ.

ఉ. మంది గుఱాలు నేనుఁగులు మావుతులున్ దొరలెన్నఁ జెక్కలై
క్రందుగఁగూర్మితో నెదురుగాఁ జనిపోఁజులు దీర్పఁ జూచుచున్
గొందలు ముందఱన్ బయిఁడి గోలల హెగ్గళు లెచ్చరింపఁగా
నిందని యామువేఁబోదలు నేనుఁగు నెక్కి మదిం జెలంగుచున్.

వ. వీడుచొచ్చి యారాజు రాచవీదిం జనునప్పుడు.

ఉ. చూడఁగ నేగుదెంచి కదుఁజుక్కల తోడుత రాయు ముత్తెవుల్
మేడల మీఁదికెక్కియుల మేనక క్రేణి యొనర్చు బ్రాయపుం
జేడియ లబ్బురంబయిన చెంగలువల్ తగఁజల్లి రందఱున్
వేడుకతోడ రాకలువ విందుపయిన్ మదిఁగూర్మి లెచ్చఁగన్.

క. అంతట నాగసరంబుల । నింతులు తానములు మిగుల హెచ్చిపుచు సా
మంతము పరవన్ బువులు వ । సంతములో నుగనుగొనుచుఁ జనుదేమఱియున్.

సీ. వేలుపు పూఁబోండ్ల గేలిసేయునాయారి చెలువలు దగవీరమలహారియురు
గ్రొక్కఱు మెఱుఁగులుక్కునస్రుక్కఁ గాఁజేయు వెల్లఁదుకలొదింక్కరువీరణములు
వలరాజు కెంచినచిలుకలవలెఁ జాలఁజెంపొందు నెలఁతుకల్ పిల్లగోళ్ళ
పూఁదీఁగెలోయనఁ బాలుపొందుపడఁతుకల్ పెల్లుగాఁ బైఁడి తప్పెటలువాఱియు

గీలిగినవిటులెల్ల నేర్పుతోఁ దలిరుఁబోండ్లు । కడఁగి ప్రేమింప హొగ్గడి కత్తెలరిది
పైఁడికోలలుపూని వేపడఁడటంచుఁ । బల్లకీ ముందఱను బరాబరులు సేయ.

వ. అరుదెంచి.

క. ఆదట నేనుఁగు డిగి తన । పైదలియుఁ దానుఁ బైఁడి పళ్లెరముల మా
తైరువ లారతులీఁగా । ప్రోదిఁ దన నగరు సొచ్చెఁ బూనికమెఱయన్.

వ. అనీవుడు నటమీఁది తెఱంగెట్లుండెనని యడుగుటయు.

ఉ. లాలసరీగజాంకుశ తలంపుల సొంపుల తమ్మిచూలి యు
య్యాలయు నింగి పట్టముగ నందన మర్చిన నీయసంబుచేఁ
గాలిమెసంగుతేఁకి యొడికంబును జక్కుల సోయగంబు ము
త్యాలి దెసంగు డిగ్గుపడునట్లుగఁ జేసిన చాగపుంబలీ.

క. పాలఁతులకు మేటిపగఱకుఁ । దలఁపులలో నుండు చక్కఁదనమునఁ గడుఁ జే
వ బలువు గడంకల నెన్నం । గల జాణల రాయ మేనుగలవల రాయా.

బంధురవృత్తము. అని మొనసెదిరెడు బలుపగతుర మూఁకను కడలింగని యేనికపోఁ
జని రొదు పఱపగునల తతిమలచేతందగఁ ద్రచ్చి మెలంకువ సం
తన కలిగిన గెలుపులసిరి నెఁతన్ దక్కంగైకొని యాయకతో
నెనరుగ నసపుంగలువల సైదోడ్నీటుగఁ గూర్చిన సేరుపరీ.

గద్య. ఇది శ్రీమదన గోపాల మంత్రప్రసాద లబ్ధసారస్వత సుకవిజనహితవచో విభవ భావనామాత్య తనూభవ పొన్నికంటివంశవర్య తెలగనార్య ప్రణీతంబైన యయాతిచరిత్రంబను నచ్చతెనుఁగుకబ్బంబునందుఁ జతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము.

క. సిరి రాచవేల్ప కదుసీ । వరితనమున నీటిదాల్ప వేమురి సుడిపా
ల్గొరవంటియొప్పుగల డే । వరజాణ యమీచుఖాన వంపుతేఁడా.

వ. అటుమీఁది తెఱంగు వీనుండికట్లు యయాతి దేవయానం బెండ్లియై వల్లభు సిరులతో నుండునంత నక్కన్నియఁ దలిమం జెక్కొంపందలంపు తలిరుంబోండ్లు.

సీ. నలచివ్వైచినఁ జాలనలరు కప్రపుఁ దావి పొలుపొందు నెమ్మేన బుగులుకొనఁగ
వేనలిఁ ధుర్మిమినా విరి సరంబుల సొంపు లలమితేఁటుల నెల్ల నామతింపఁ
దెలివి కట్టాణిముత్తెముల పేరుల రంగు కలిమి పాలిండ్ల వెన్నెలలు గాయ
వలపుల చిఱునవ్వు కలయఁబూఁజాలుఁగా ముద్దుఁ జెక్కుల మీఁద మొలకలెత్త

న్నఁ జెలిఁగౌఁగిటన్ బొదివి పొందెఁ గడుం గడు సేదఁదీర్చుచున్
ననవిలుకాఁడు సంతసమునం దనపూనిక యాటకుబ్బఁగన్.

సీ. పుక్కిళ్ళవిడియంబు లక్కఁ బ్పురపుఁబావిఁ బొదలెడు సన్నయూర్పులు నెలంగఁ
గౌఁగిళ్ళ బిగ్గరఁ గదియించి మేనుల నిరువుర చేతుల నెలమి నలమఁ
దలిరుపెం దెప్పులు దాచిన చందాన మునిపళ్ళనొక్కిల మోవులలరఁ
జెలఁగి పెనంగఁగూర్చిన క్రొవ్విరులు జాఱి చిక్కనొప్పనఁ జిన్నెలమరఁ
గ్రమ్మ చెమరున నొక కొంత గరఁగి నెఱసి । బుగులుకొన్న జాలు కస్తురి బొట్టుదనర
నిబురముఁ బున్నఁ దగిలిరన్నెలఁ తేఁడుఁ । బడఁతియును నంతవలరాచపనులనలసి.

వ. అప్పుడు.

చ. తెలతెలవాఱెనన్ దొరల దేవర తామరకంటివాతెఱన్
బలుమొనలొత్తి మేల్కొలుపఁ బైదలి గేస్తురి మోము చెక్కుచే
నలముచుఁ జేతి నువ్వులువ నంత మొలన్ సవరించి లేచి తా
నలయక వీడెమిచ్చె నతఁడప్పటి కప్పని పైఁదలంపిడన్.

వ. ఇట్లు వీడెంబొసంగి క్రమ్మఱ నారాచకొమరు కోర్కి దీర్చి నేర్చు తమినలరునంత.

చ. పెనిమిటి యైన వెన్నుఁ డొగిఁ ద్రేయుడి నచ్చినఁ బుట్టుగ్రుంకుగ
ట్లును తన రెంపు చేతుల నొయారము మీఱఁగ నేల కొమ్మ దా
ల్చిన పవడంపుఁ జుట్టులుఁగుఁజిందము నుంబలెఁ జూడనొప్పెనం
తనుద గఁదూర్పునన్ వెనుకఁ దమ్ము వింధును జందమామయున్.

వ. అప్పుడప్పడంతి యొప్పులకుప్పయగు పసిండి యుప్పరిగలోనికిం జని తగుపనులు
గావించి యున్నంతం జెలులు వచ్చి.

గీ. రహిని వలపులరాయని రాచలచ్చి । కగణి నొకవింత యగుసోయగము న మెఱయు
నిన్నఁ గనుఁగొనఁ గాఁగ గల్గెఁ గన్నులారఁ । గోర్కెలెల్లను మాకుఁ జేకూడె నేఁడు.

వ. అనిపలుకం గినుకం బఱెజంకించు దేవయానం గని యొక్క తొయ్యలి యిట్లనియె.

సీ. అదలించితివి కొమ్మ నదియే మెఱుంగుఁ బయ్యెదజాఱనీకు వేయిగురుబోఁడి
యొఱుఁగకన్నది దాని నేల జంకించెదు వెలఁదిరో యింకొక్క విడెము నేయు
మఱచి పల్కినది యొమగువయా యొలనాగ మెడఁ బచ్చికస్తురి మెడిచియలందు
నగుచున్నది దీనిదగు తప్పుఁ జూడక సందిళ్ళఁ బూయవే చవిద్యమ్మతివ
కనలనేటికి వీడ్వడఁ గప్పుకొన్న । మగని దుప్పటియిచ్చి రా మగుడ ననిన
నతివ బంగారు నరలోనికరిగి మిగులఁ । బెరుగు సిబ్బితిచేగడెఁ బెట్టుకొనియె.

సీ. ఇట్టులరలోనఁ జొచ్చిన యిగురుబోఁడిఁ । గల్లఁజేసితిమని చాలఁ గర్వించి
పిమ్మట నిను నచ్చి సకియలు పెంపుసేయ । నలరె సతిపిఁగొన్నినాళ్ళరుగునంత
క. పలవెలఁబాత్రె నాగ మూ । ర్పులు మిక్కిలి సందడించెఁ బొక్కిలి పరిసెన్
నలువెక్కెఁ జన్నుమొనలన్ । నెలకొని యప్పైదలికిని నెలమసలంగన్.
చ. కడుఁబలుపయ్యె నెన్నడుము గ్రంతుగ వాచవు లుప్పతిల్లె నన్
దౌహృదములు ప్రేఁకమయ్యె మదిఁదోఁచెను గోర్కులు పాటలాటలన్
గుడుపులు నించవయ్యె మతికూర్కులు దప్పియుఁ జాలఁబుట్టె నె
న్నడలు దడంబడం దొణఁగె నాతికిఁ దొమ్మిదినెల్లు నిండఁగన్.
వ. అంత.
క. లిపినానెలఁ దకు యనువనఁ । గలిగెం గోమలికింపు కలిమి కలికికి మగఁడున్
బలె రూపు సొ పురున్ రా । కలిమియు బలిమియు దనదుకై వడిఁదోఁచన్.
వ. ఇట్లుగలిగిన యక్కుమరుండు పెరుగుచున్నయెడ.
గీ. కలిమికై దైవార నయ్యింతి గనిరె మఱియు । నలరి మర్త్యసుఁడను రాచకొలువ తేఁని
గట్టుదొరకట్టి కూరిమి గడలు కొనఁగ । నాలు మొగములు గలిగినయతని బలెను.
వ. ఇవ్విధంబునం బెనిదంపుఁ గడిమినుగఁటిమినింగడునమరకొమరులం గాంచి మించిన
సిరులం గొలలు దేవయానం జూచి శర్మిష్ఠతనలోన.
క. పెనిమిటినిఁ జెంది కొడుకులఁ । గనమఁగువలు గోరు చెందుఁ గలదటువలెనే
పెన్నిమిటినిఁ జెంది కొడుకులఁ । గనయనుగదె దేవయాన కణఁకెట్టిదయో.
క. ఏమిసుకొనఁగలదిఁక నే । గోమున రాకాసితేని కూఁతురఁగా నే
నోములు నోఁచితినో యీ । బాములఁ బడవలసె నను చుఁ బనువుచునుండెన్.
క. అంతట నాకనాయకులు । సంతసమునఁ గొల్వఁ బైఁడి తెఁగ్గ తెప్పైఁ జే
మంతుల మాశువులోవిరి । కొంతపు వేల్పవఁగ రాజు కొలువున్నయెడన్.
మ. కుసుమంబద్దిన వల్వ పయ్యెద చెఱంగున్ ముంగలం జెక్కి వె
క్కసమై యెప్పుడు గిబ్బి గుబ్బ చను ప్రేఁకంబానఁగాలేక గొ
నసియాడన్ మొలనూలిగంటలు లొగి మ్రోయన్ గొమ్మయొక్కర్తు వ
చ్చి సుమాళంబున మ్రొక్కి కానుకొసఁగెం జెంగల్వలాతేనికిన్.
ఉ. ఆవిభుఁడొల్లసంగకుసుమ్మొలి తోఁచుతఁ గొమ్మ మోమునన్
దావి క్రొవ్విరులు తమ్మిదలఁదాఁ బలుమారును జోఁక కొంచు నే
దేవరతోఁటఁ గాచు పొలఁతిన్ వినుమచ్చట సొంపుమీఱు పూఁ
దీవెలు విన్నవింపఁ జనుదెంచితి నిచ్చటి కంచు నిట్లనున్.

మ. సురపొన్నల్ కలిగొట్లు పింజుగలు కర్జూరంబు లశ్వేందలున్
గురువిందల్ పొగడల్ మొగళ్ళు విరుగల్ గోరంటలున్ సంపెఁగల్
గరుగుల్ జిన్నలు దాడిమమ్ములు మొగల్లామ్రాంకు లొక్కొక్కటిన్
విరులం గన్నుల పండువై తనరెడిన్ వేంచేసి చూడందగున్.

క. అని విన్నవించు పలుకులు । విని సంతసమొప్ప రాజువెలఁదుక లెల్లన్
మునువడి యావిగములతోఁ । జనుదేరం గదలి తోఁట చక్కికి నరిగెన్.

గీ. ఇట్టులరిగిన రాజుతో నేఁగుదెంచు । కొమ్మలెల్లను బువ్వులు గోయఁగడఁగి
మొత్తములు గూడుకొనుచు నువ్విళ్ళుగాఁగ । గడలఁ బ్రామ్రాంకుల వెత్వేలఁ గ్రమ్ముకొనఁగ.

సీ. కొమ్మ యీపొన్న పూగుత్తు లంటకువేని కొమ్మరైన నీగబ్బి గుబ్బలాన
చెలువ యీమావి లేఁజిగురంటితేని నెత్తావి నింపొందు నీమోవియాన
వెలఁది యీపూఁదీవియలనంటితేని సన్ దొండపులతోఁడ నీయొడలియాన
కలికి యీకొలనిలోఁ గలువలంటితివేని కడు నొప్పు నీవాలుఁగన్నులాన
యతివ యీమెట్ట దామరలంటితేని । నాఁడివిచ్చాలెడ నేను నీయడుగులాన
యనుచుఁ బూఁబోండ్లనెల్లఁ దానాన పెట్టి । తోఁటలో య్యొక యారాజుతోడ ననసు

ఉ. వన్నెగమీఁదఁ బ్రాఁకి దిగఁ బ్రాలెడు తీవలచేత నొప్పెడుం
బొన్నలు జేఁస చూచితివె పూలజడం గున నాల్గు వంకలం
జెన్నుగ వ్రేలుచున్ జడలచేఁ గడుమీఱుచుఁ బెక్కురూపులౌ
క్రొన్నెలఁదాల్పు వేలుపులొకో యని చూపఱు చూచి మెచ్చఁగన్.

క. బలువగు సొంపున వ్రేఁగగు । తలిరులచే మావిగములు తద్దయు మించెన్
వలరాయని తామర కెం । పుల మేడలు వోలె పల్కుబోఁడిల కిరవై.

చ. పరువములైన క్రొవ్విరులఁ బాయక కెంపగు దాడిమమ్ములన్
దిరముగఁ గ్రమ్ము నట్టి పువుఁదేనియ లానఁగ వచ్చి క్రమ్మఱన్
దిరుగుచుఁ జాల్పలైన మగతేఁటులు మీఱెడు తేఁడ చూచితే
విరివిలుకాఁడొనర్చు నలవేలిమి మంటలపైఁ బొగల్ వలెన్.

క. పనసలు కెమ్మోకలఁ దగుఁ । గనుఁగొనఁగా గాడ్పు బల్మిఁ గారాకు పెక
ల్చిన చోటఁ గ్రమ్ము నెత్తురు । లనఁ జూపఱు మనుల కెల్ల నబ్బుర మొదవన్.

చ. అరుదుగఁ బువ్వుఁదేనె కడుపారఁగఁ గ్రోలుడు నన్నుచూపిన్
బరువున దవ్వుగా నెగసి పాదిరి మీఁదికి మాటిమాటికిన్
దిరిగెడు తుమ్మెదల్ వెసఁ బుదెవర పచ్చల మేడ యొక్క యె
చ్చెరువుగఁ గుంట పింట పడిఁ నమ్మెఁ కస్తురియుండలో యనన్.

గీ. సన్నగఱువలిఁ దోఁచిపలు సారెసడిని । పొగడ క్రిందట రాలిన పువ్వులమరెఁ
చెరువగలమీఁదకేసర పేరిదమె రాఁగఁ । దొరుఁగు మరుతేజ సెలవుల మరువులనఁగ.

క. ఠ గోడ వంకఁగఁ జూచిన యా । ముఁగ్గలి సంపెంగ లనగ మొగినామనిదోఁ
బోంగుమఁ బఱపించిన మరు । బంగారు గుడారములనఁగఁ బరగెనుఁ గంటే.

ఉ. అల్లనెకోయిలల్ పొగడు టాకను సంజుచు సంజినల్లనన్
ప్రక్కెంచినామమునఁ బోవరల్ దమయుల్కచు చిన్న గండియల్
జల్లని క్రొత్తఁ గన్నులను జొజుదగ నన్నెరాచ బూతపుం
విల్లలు వోలె నచ్చికటి మేనుల చాయలు చీతు రొప్పగన్.

గీ. పడఁతి యొయ్యారి విన్నఁ బింపఁగ వినుచు । నసుగు దేరంగ సొంతటనలకఁ జేసె
కాళ్వలోఁ గొన్న తేమావి గముల నడుమ । మెఱయు పొదరిటిలో నశరి ప్తదనరి.

గీ. అసుగుఁ దామర లోక కొమ్మతోడలమీఁదఁ । జాఁచి పూఁ బాన్పపై నొక్కసకియమేన
నత్తమిలి మోము తావికి నలము తేంట్లఁ । జూచి నత్తమ్మి క్రొవ్విరిఁ జోపుకొనుచు.

క. గరగరికనుండి రెండన । మగఁడుం బలెవచ్చి జేనిమైపోల్పు మదిన్
బారిపోయెనఁ గనఁగఁ గూరిమి । కరమెలమిన్ మొక్కెత్తఁ గనుఁగొని తన్లోన్.

శా. ఈరావేలుప్ర [illegible] తామగఁ జూగా నేనోము నో
కా నాకానుం ...ంచురనుచన్ గావ్యన్నకోర్కుల్ మదిన్
తేకల్ పెట్టఁగ లోనఁ బూవిలుకుఁడున్ బ్రేరేఁపఁగా నంతటన్
జేరంగాఁ జనుదెంచు రాజుఁ గని లేచన్ బాన్పుపై సిగ్గుమన్.

గీ. ఇట్టులేచి జేఁ కెమురేగి తనచేతి । కమ్మకమ్మిఁ గూర్మిఁ గానుకిచ్చి
యొదలఁ దనరు కెంపుఁ దోఁచవుల కెంజాయ । నిక్కఁ బుడమిఁ జాఁగి మ్రొక్కినపుడు.

వ. ఇట్లు మ్రొక్కి జేని సమ్ముద్రియ గద్దెపైనుంచి తద్దయు నుద్దవిడి నతని మీఁది తమకంబు గమకంబై పర్వ నతని మదియుఁ దంపయుం దగులుటం దెలిసి కలికి చిలుకలు గులుకు కిలకిల కులుకులు దొలఁకు నెఱపాలుపుల నెలవుకోలు పులుకులు జళుక మెలఁకువ నయ్యయాతికిట్లనె.

క. వినుమన్నేలిన నెలతకుఁ । జనిమిటి వైనపుడె నాకుఁ జేనిమిటివగుదె
ట్లున నాలుఁగోడుకు పరువుసే । ననునవి పాయని చనవులు మనుమనిననే.

క. అనిగాన దేవయానన్ । మదిఁ గైకొని నట్లు నన్ను మన్ననమిఱన్
గోదలేకయుంతునేలము । వదలక వలతేని బాసి వడిఁ బడకుండన్.

గీ. అనుపఁ దొయ్యలి ట్లిచు నయ్యయాతి । కొమ్మ నిను నిచ్చు నాఁడు శుక్రుండు నాకు
నప్పగించుచు నొక్కటి యానతిచ్చెఁ । బడక వెలిగాఁగ దీనిని నసువు మనుచు.

వ. అని పలికి యతని యానతిం వెలది మిగుల నమ్మగువపయిం దగిలిన తనమది మగిడింప నగరికిం జనియెనంత శశిముఖ మరుబారికి లోనై.

ఉ. చొక్కటపుఁ జెయ్యి చేర్చి సెగచిందెడియూర్పులవేఁడి మోవి తాఁ
బొక్కఁగఁ గంటినీటి తెలిబొట్లు చనుంగవ మీఁదఁ రాల తేఁ
డిక్కడి కేలవచ్చె ననువేటికి నెవ్వగఁ బాలుచేసె నే
నెక్కడ నివ్విరాలి దరియింతుఁ దలంచఁగ మించు కాఁకలన్.

సీ. తావులు నెఱసి యేతావులు నిండఁగఁ బొదలి యుమ్మాఁకులు పూయనేల
పూచెఁబో యీతోఁటఁ గాచు తామరకంటి పోయి విన్నపముఁ బాఁజేయనేలఁ
జేసెఁబో యిదిగతి చేసి యూరావేల్పు తెఱవలుగొల్వనే తేరఁ గేల
యేతెంచెఁబో వేడ్కనింతయుఁ గనిపోక చెలువుఁడియ్యోగకు వెంచేయనేలి
కోరిపెంచేసెఁబో లోని గుట్టుపిడిచి । మించు కూరిమి నేనె పైకొంచు వేఁడ్క
గొసరి డాసిననతఁడియ్యకొనక చనఁగ । వలపుజలి యించుకొనియిట్లు కలఁగనేల.

క. అనుచు న్నెక్కలి మదిలో । ననలెత్తెడు కోర్కెచేత నలఁగుచుఁ జెలులె
ల్లన్ను జేరి వేడుకొనఁగ । గినియుచు విడెముల్ల కారగింపక వగతోన్.

లయగ్రాహి.

అంచయొయ్యారి నడపించక కలచిల్కఁ జదివించక నెమళ్లాడ మెసంచఁ దగఁగానా
డించకొగిఁ బారువపుటీఁచు గులుకుబ్బె నఁదలంచక జవాది మెయినించక ననల్ గో
యించక కురుల్ విరులు నించి జడనీటు సవరించ కలపీటె మొరయించక కొలంకుల్
గాంచక తలంగి కడు నించు విలుకాని సెగ నుంచుకొని వేఁడిమి గల్లంచు మదినుండెన్.

మ. జగమైసొంపుమ దమ్మిమెయి ఉఁగు రాచెంగల్వ చేకత్తియున్
సిగపూమొగ్గలు ఠాణ్యతల్ చిగురు కాసెన్ జెక్కెనన్ జాలఁబ్రో
ల్పగునన్ గేదఁగిరేకువంకియునుఁ జాయల్ మీఱఁగాఁ బువ్వుదీఁ
గగుడెం దావలరాచయొంటరి కడుం గేడింపుచున్ జిమ్మినన్.

ఉ. కన్నులనీరు గ్రుక్కుకొని కాఁకల గుంటుఁ బెరలంగ గాత్రపుం
జన్నుల మీఁది మత్తియపుఁ జాయలు వేఱొకజాడఁ గాఁగ నె
క్కొన్న విరాలి చేఁ దలఁకు కూరిమి నెచ్చెలిఁ జూచి విన్ననై
కన్నియ లందఱిం దమకుఁ గన్నుల నీరొలుకంగ నలంగుచున్.

క. కంటిరె చెలువలు వాలుం । గంటిని పూవింటిదంట కాఁకలు తనపై
నంటిన నోర్వక పొరలెడి । వింటిగె చలిపనులు సేయు వెరవిఁక వలయున్.

రగడ.

అని పల్కి చెలులంత నలరుఁ దేనియవాఁక । కనుపట్రోవులలోని కప్రపటుల్ల మాకం
నడుమఁ జొప్పొంది పొన్నలలోన లేమావి । కడ నొప్పు గొజ్జంగికమ్మ క్రొవ్విరి తావి
తిలకించు నెలరా తిన్నెమీఁటటఁ జాలఁ । బాలుపొ నమంచి కప్పురపుఁ బల్లులమేడం
గావించి యుండఁ జేతి [illegible] రేకులు నింపి । యాపెలఁదుకఁ జెప్ప యందు పైఁదగ నుంచి
పొంచి గందపు మేన పూటి మాటికి బూసి । మిచుము తెప్రసరుల్ మెడ క్రమముగా వేసి
తన్ని మొగ్గలు దెచ్చి తలఁ దల్ గాఁ జెట్టి । క్రమ్ముకో లేమాండ్లు కడియమ్ముల్గాఁ జుట్టి
కరమొప్ప చీని చెంగావి వల్వము గప్పి । కరుల తేకులఁ జాల వెందిమీఁద నుపిప్పి.
తలిరాకుఁ దగ మెట్టు దమ్ములఁ గీలి చి । పలుమారు మూఁగి పైవలిని లాలించి
చలిపనుల్ గావింప జాణనూపట లేక । బలియ గిలోఁగయ [illegible] తెల్లమఁ మూఁక
లగుచుఁ [illegible] దక్క టూ [illegible] కొమ్మ । [illegible] ఁగుచున్న దెవ్వరుమూఁ [illegible] గలరమ్మ
యనుచు నెమ్మది దాల్మియులరించఁ కొని చె । నన పిల్తు మూఁ [illegible] బుఁ గోరి.

చ. వలపులరాయ యిచ్చెగురు వాతెఱ కొమ్మనలంచు చెల్ల న
ప్పొలసుల బోనపు దొరకఁ బుట్టిన గాదిలి కాంతు [illegible] చు సో
సొలయక యొందు వానిఁ దెగఁ జూచిన రోయ రె నన్న నయ్యయో
తెలి మువు కిక్కుఁద శ్రీపగిలెఱు నె దీకఁ గె [illegible] నంటటా.

క. పగచాటు నీ మొ న । ట్లగుట యొకింగియును బలియు నాము కథన ని
ప్రగువటా దెన కెద కట్టి । తగు సేవలరాజ దాసిఁ డపోయువు గా.

చ. వలపుల రాజ నీవు డళవాయల జాబిలి చిల్క తేజి తూ
పులునన లెంచ కల్ చెఱకు పొంకుగఁ జేటులు నారి బొంగడి
తలి రెమ్మావియంపపొది తారడు తెమ్మెర పట్టు పిట్టి నీ
కలవడు కేల్లు మొక్కలపుటందము లబ్బుర మెంచి చూచినన్.

సీ. నిగిడి తెర్వాయల గుండెలు ఝల్లురనఁ జెచ్చ పెళపెళ నార్చు కోవెలకుఁ దోడు
పలుకు పల్కనకు నింగలపు పేడిమి చిల్కఁ గిలకిలల్ గులుకు చిల్కలకుఁ దోడు
మొనసి మేనులు చలుక్కని పొక్కఁగాఁ దూరి మెలుము చు విసరు తెమ్మెరకుఁ దోడు
వీనులఁ గ్రొవ్వాఁకి వేఁడి మూఁకులు సొన్పు లాగున మ్రోయు తేఁటులకు దోడు
నీవు పగవాఁడవుఁ బలె నెలఁత మీఁద । నెగలు వెదజల్లు వెన్నెలల్ దగుఁ వైచి
నెగులు ఫేయంగ నీకును దగునె యకట । చనదెయిఁక నైనఁ జెలినోము జందమామ.

వ. అని వలరాయనిం గలువలరాయని దూఱి పలికి యచ్చెలువలు వెండియుఁ జలువలు
గావించం దలంచినం జూచి యాపి గురుఁ బోఁడి పెల్లనట్లనియె.

క. కోఁతేఁ జాలి యొక్కెడఁ । గడవట్టుననట్టి చల్వగా వించెదరీ
వ్యాడియూసలేలయింకను । విషవృక్షము నామీఁదికూర్మి వెంచదుక లెల్లన్.

వ. అని పల్కునెడ.

గీ. సకియ యక్కొల్లఁ దడియుఁగాజాలి నెఱయు । చున్న కన్నీళ్ళు మిక్కిలి నానరెఁజూడ
నలిగి నఱరాఁగఁ జేసిన తులరుఁ దూపు । లెపుడు దాఁనమంట చల్లార్చునట్లు.

క. ఈడగునో కావోయని । చూపక హత్తించునట్లు జోటి యడుగుటన్
జేడియలొత్తిరి కెంజిగు । రోడకు నాయక్కతాళు మొక్కంతనుచున్.

మ. దళమైమించువిశాలి కాఁకలఁ గడుందావంగఁబూఁబోఁడి మై
కలయన్ జల్లినకర్పూరంబు మరె పీఁకన్ రేసి పూవంటి వాఁ
డలుకంబల్కులుఁ దూపుఁ గ్రొవ్విరుల సేయన్ రాలుపాపాళ్ళుకం
బళె నెత్తావులుఁ జల్వలోని మిసుమల్ పై పైఁగదున్ బర్వఁగన్.

గీ. ఇంతయొక్కడనీ దేటె దిట్టజాలి । నక్కటాయని మేనెల్ల పలమి నిమిరి
కడిఁదితమ్ములనప్పుడు కన్నదోయి । నెలఁతయొక్కతె తేటపన్నీటఁ గడిగె.

వ. ఇత్తెఱంగున నందఱు నెల్లం జలి పనులు సేయుచుండిరంత నక్కడ యయాతియు
శర్మిష్ఠం జూచినయది మొదలు తనమది బాదలు వలరాచపేఁడిమి వాఁడిమిం
బొక్కుచు నొక్కయెడ బూవఁ గూడిక మేనలో నేకత బువనుండి తనలోన.

సీ. ఆకొమ్మ వేనలి యడుగుఁ దమ్ములు నాసల్ చిఱునొసల్ బొమలును మెఱుఁగుఁ గోడలు
కన్నులు పిఱుఁదు మొగంబు నెన్నడుము లేఁ జెక్కుల్ళుఁ బొక్కిలి చెవులు నారు
తెలివప్పు గబ్బిగుబ్బలు మోవి మెడయుఁ బల్వరుస చేతులు గ్రేళ్ళు వాఁడిగోళ్ళుఁ
బలుమఱుఁ దేనియలొలుకు పల్కులు చెన్నుమించులగేరు నెమ్మేనియొఱపుఁ
దగిలి మదిలోన నిలిచి యెంతయుఁ గలంప । నుఃదంబు మాఱుఁ దలపుచు నుస్సురనుచు
మోసపోయితి నంచును మోము వాంచి । చెయ్యి చెక్కిటఁ జేర్చి తాఁ జిన్నఁబోయి.

వ. అంతకంతకు వింతయై యెంతయుం బలియు వలరాచ కాఁక గ్రేఁకంబున గ్రొద్దు
గడపుచున్నంత.

సీ. అలమి నెమ్మదినున్న యతివ లే నవ్వు చేబలె నాడ లెల్ల వెల్వెలుకఁ బాటె
నా చాన మై రంగు లను తేనెసోనఁ జేఁదిలకించె ననఁ గోర్కి తీఁగె సాఁగె
నా నెలఁతుక మొగంబు ముసుంగు నెలతెల్విబెడంగున్నఁ దమ్ములుసాలవఁడ్డాంగె
నా లేమ దనుగొండలాన లేమినిఁ బోలెసాఁగి గిట్టూర్పుల్ళు సందడించెఁ.
బూఁతనలోననిల్చిన పొలఁతి నెప్పుడు । మఱితలం పేమియును లేక మదికి మిగుడ
నిగుడఁ చూపులఁ గినుఁగొంచోడగ మఱిత్త । చూపులనె చూచు మదుమపల్ సోఁకి కలఁప.

క. తనమదిలోపల రాఁగెడు । ననలుని కాఁకచేత నలినలియగుచున్
మును కొన్న సెగలకోర్వక । నునుబాన్పున నున్న రాజునుం గనిచెల్వల్.

క. తాలిమి గలవాఁడగుటన్ । దాళుచునున్నాఁడుగాక తరమగునా యీ
జాలి బడఁగా నిప్పులు । రాలెడు శైత్యకరు నిల్ప రాచెన్వరికిన్.

క. ఈరాజనవకేసముగ నాఁక । తీయుఁగ గావించు సేదఁ దీర్పమిదగునా
యోముచున మైసెగలకుఁ । జేరఁగ రాదనుచు నెపము సేయుందగునే.

వ. అనిపలికి.

క. సింగారపుఁదోఁటకుఁజని । చెంగల్వల కొలనిపొంత జిన్నలకడ సం
పంగియల నడిమియనఁటుల । చెంగట లేమావిదండ సేమంతులలోన్.

సీ. గందంపుఁబొడి పైచిగట్టిచియుఁ పైపై నెలరాఁగట్టిన నెలవునందుఁ
గల్వరేకల మిద్దెఁ గావించి యాచుట్టు కదుపేద దడిగట్టి విరులతెరఁ
బోసిముత్యాల కీల్బొమ్మలు లేమూఁడుఁ జెమ్మనగ్రోవులఁ జిమ్మసెగయు
పన్నిటిజొబ్బిల్లు పన్ని కప్పురపుఁదీవె మీఁదఁబుప్పొడి రవపోదు కొల్పి
గడితపడినట్టి పైన్నెల కలుకులమర । మెఱయు వసగండ్ల బొమ్మల మేటివగలు
చూచియుం బలెగఁగఁగఁగఁజొచ్చుకుడనరు । నంచుమీఁదటఁ దెచ్చి యయ్యాలినునిచి.

గీ. మించు కార్చిచ్చు సేత నశించఁ బోవు । తెగువ నారాజు మైసెగల్ దీర్పఁబూని
చలువలొనరింప సమకట్టి చెలువలెల్లఁ । గదిసి యమ్మేటి మేని కాఁకలకుఁ గాక.

సీ. పొరవారనిండఁ గప్పురపు వత్తిల్లెస నరిసరుల్ కొప్పులఁ గరముఁ జెరివి
చినుఁగని యనఁటి లేఁజిగురుగుబ్బలపైఁదఁ గదియంగఁ జేర్చి పయ్యెదలొనర్చి
జిలుఁగుఁ జేలలమీఁదఁ జెంగల్వ విరిరేకు లెలమి గాఁ గూర్చి యుంపలరఁగట్టి
గములుగా నెలసూడిగములు గాఁ జేతులఁ దలమూఁగఁ చూడ్కులుగుత్తములు చేసి
మఱియు నందఱుఁ దమ్ము నేమఱక వచ్చి । తెఱవలెల్లను మిగుల వాతెఱలు వాడ
విరుల తేనియ నించి వావిరిని గంద । మసలు గావించు మేనుల నలఁదుకొనుచు.

సీ. కురులలోఁ గదియంగ క్రొత్త ప్రప్పొడిఁ జెప్పమే దించి నించెను మెలఁత యొకతె
యువముగా వట్టి కేళ్ళి చనొప్ప పూఁదేనె యొడలిమీఁదను జల్లె నువిద యొకతె
చెలరేఁగి యనకైన సిరిగంధమున ముంచి విరుల వీచోపుల విసరె నొకతె
పడనిచ్చి పచ్చికర్పూరంబునఁ గావించి కడియముల్ దొడిగెను గలికి యొకతె
కలయఁ బన్నీటఁ దడిపిన తలిరుఁ దెచ్చి । యడుగుఁదమ్ముల నొత్తెఁ దొయ్యలి యొకర్తు
చాలఁ జెవ్వాగు నాణిముత్యాల పేరు । లతని యక్కున గీలించె నతివ యొకర్తు.

క. త్రిప్పసుఁ జేసికినలఁదిన । కప్పురపుం గందములరెఁ గస్తురియుబలెం
గప్పురపు చాయలఁ దగి । మప్పిరిగొను మేని కాఁక ముంచుకొనంగన్.

క. చెలులందఱు నీకరణిన్ । బలు దెఱఁగులఁ గలుగు వలువపనులొనరింపన్
వలరాచ కాఁక మిక్కిలి । తలచూపి య్యొకింతయైనఁ దరలక బలియన్.

లయవిభాతి.

చెలువలొనరించు బలుచలువలకుఁ జైనలముకలువలకుఁ జేఁటులను తులువలకు లేఁబూ
ములుకులకు ర్వాపిలుక పలుకులకుఁ దెమ్మెరల జిలుకులకుఁ గ్రొన్ననల తళుకులకు నెమ్మే
యలపులకుఁ బారువపు సొలపులకుఁ గ్రమ్ముకొను తలఁపులకు మ్మురవు వలపులకుఁ దెల్వె
న్నెలలకును గొమ్మగిముకలలకును జెంతఁదగు మలలకును గోర్లులనువలలకు నులోఁగున్.

వ. ఇట్లు వలరాచ సెగల మిగులనాగులు రాజుం గనివగలం దగిలి మగుంబలిట్లనిరి.

క. మఱుఁడా యెవ్వరితోడన్ । బుగడావడి వేడి వాఁడిపూఁదూపులచే
మఱుడా సినాంపనక్కట । యొరుఁడా యీరాజు నీకు నాఁడదలఁపంగన్.

క. వలరాయ యీ వేఁడిమి నీ । తలరాయూ ఖుంచుకైనఁ దలఁపవు మదిలోఁ
గలరా యీరాజునకైన । కొలరాసే లయ్యతిట్టు కుడువఁగనీకున్.

వ. అనిపల్కునంత.

శా. ఆసంపెట్టిమఱుందు నోంప నగతోనానేల త్రేఁడిమ్మెఖుం
గాసిం బొందఁగఁ జూడతే కరుగు వీఁకన్ బ్బద్దు పెఁగ్రుకినన్
బాసెన్ జక్కన లిర్లు చాలబలిసెన్ జైఁజంమురుండొప్పఁగాఁ
గాసెన్ వెన్నెల పిండిచల్లినకడంకన్ గల్వపూ పండువై.

వ. అప్పుడు.

క. వెడవిల్తుఁడలరువింటను । గడువడి విరిదూపు లేర్చి కదియింపుచు న
ప్పుడఁ తిరిన్ రాచంతురునిన్ । గుడియెడమల నేసియేసి కోయని పేర్చెన్.

గీ. ఆఁసమశరిస్త్రమిక్కిలి యులమూకొనుచు । మించు వెన్నెల వేఁడిచే మేనువాక
బుప్పఁ బానుపు మీఁదటఁ బొరలి పొరలి । వలపురాయని చేఁత చేఁ దెలివిదఱిగి.

చ. పెడపెడఁ గన్నుమూయుఁ బలవించుఁ గనుంగవ విచ్చి రాజ నన్
విడువఁగఁ బాడియే యను గనింగని యేచెదు మేని వేఁడినే
మిడుకఁగ నీకు నాఁడుకోల మేలటు వేయను నల్గిపోవ నా
యెడనొక నేరమైనఁ గలదే యను నన్నిటఁ జూడవే యనున్.

వ. ఇట్లు పలికి మరునిపూముల్కులకులుక నక్కలికి క్రమ్ముకొని క్రమ్మఱ మూర్ఛాగం
బగు తెమ్మలు గావింప గొమ్మలు గడంగి.

సీ. ఉలివమీఁకిఁ దూలె నాలసింపఁగ నేల చల్లఁగాఁ బన్నీరు చల్లరమ్మ
వేడియమైనసెగ న్నాడె నీపగురాకు పరువంపుఁ గ్రొవ్విరుల్ పఱవరమ్మ
పాలుఁ దికెనివతుగాఁ బూఁదేనెలో ముంచి విరులవీచోపులు వీవరమ్మ
నెంత కనుఁగొజ్జఁగనీట మేదించిన యుశీరు కప్రము మేననలఁదరమ్మ
తెరలుమున్నవి తొంటిమత్తైనులు దిగెఁ గ్రొత్తలుగఁ దెచ్చి పాలిండ్లఁగూర్పరమ్మ
మరుని వేఁడిమి యెంతయు మలసెనమ్మ । వెలఁది కడుసోలె నేమిగావింతమమ్మ.

గీ. అనుచు వేవచ్చి చలిపనలొనరఁజేసి । యలసి వేగింపఁ జాలకయుండ నెల్లఁ
గన్నుఁదమ్ములు మోడ్చ నక్కలికి యంతఁ । దనమదంతకు రాజురాఁ దలఁచి లేచి.

క. వడిఁ గేలు వట్టుకొనినన్ । విడువిడుమని పోవుఁ బట్టి విరహానలనో నెం
బడి నేగెదు తలఁపునఁ గ్రొ । మ్ముడి యొకనేఁ మరుముకొనుచు మోములరంగన్

సీ. వేఁడిమి వెనచల్లు వెన్నెలవడకుఁ బై చెయ్యి మోమున మాటుచేసికొనుచు
నుడికినట్లున్న పుష్పాళి మెట్టఁగాఁ బోకుఁ బదగుఁదమ్ములు గెలసలమకొనుచు
గట్టులవలెనొప్పు కపురంపుఁ దిప్పలఁ గడునెక్కనిట్టూర్పు పడి చకొనుచుఁ
జలువలవలె నమగుల యడుగునఁ బడు సెలదీఁగి యులఁ ద్రొక్క యలసి తపస్సుచుఁ
బూని తెకతెక మనియెడు పువ్వుఁదేనె యొడలిపైఁ గాఁజిమ్మ ముంగి నూఁది కొనుచు
నాలిగా మపు సోఁకినఁ గీలుకొన్న । సెగకుఁ జిగురాకు మేనిపైఁ జేర్చుకొనుచు.

క. మరుఁదాఁ పోనపొకని । విరిదూపులఁ గదుముకొనుచు వసనేయుంగాం
సరిగి పాదంబంటికడ వా । విరిఁ జెలితనుఁ బ్రోచుటేఁ వెదకుచు నుండన్.

వ. అంతనక్కడ,

ఉ. వేనలిఁ గ్రొన్నిరుల్ దొరఁగ సీవులఁ గమ్మలదాలు పర్వఁగాఁ
గానసియాడఁగాఁ గిలికి కన్నులు చూపుపరంపరల్ గల్పఁగా
మేనుతళుక్కన న్మెఱుఁగు మించునుబోలె నెలంత వచ్చి క
న్నాన యయాతి పుట్టు నడియాసల దిగ్గన లేచి యిట్లనున్.

క. మగువా యిచ్చో నిట్టిది । నగవా సెగపాలుచేసి నను నేఁచంగాఁ
దగవా యొఱపునసీకున్ । దగువాఁడను గానె యనుచుఁ దహతహఁ జనుచోన్.

సీ. కదుమించునఁ దీర్చిన గందంబుల్ తొయ్యలి తొడలంచుఁ బలుమాఱుఁ దడవిచూచు
జిగిమీఱు మామిడి కెంజిగురాకు పూఁబోఁడి మోవియంచును బంటి మొనఁ దసగ్చుఁ
బూలుమైన జిగినొప్పు నలరుగుత్తుఁలఁ గొమ్మ గబ్బిగుబ్బలటంచుఁ గౌఁగిలించు
మెట్టు దామరలింతి మెట్టదమ్ములటంచుఁ దక్కుకుమని సాఁగిమ్రొక్కఁబోపు

జిలికి తేనియ లొలుకంగఁ గలవరించుఁ । గలికి చిలుకల పలుకులు కలికి రాయలుఁగు
లనుచు వేమాఱుఁ జెవియొగ్గి యాలకించుఁ । గుండెఝల్లన నేమేమొ కొసరి పలుకు.

వ. మఱియును.

ఉ. చెలువటు నిల్చినట్లునఁ జేతులఁ జన్గవ యొప్పు ళించు వే
నలితగ మువ్వ మోముగను నవ్వుఁ బిఱుంబునఁ గేలమర్చ్చి జె
క్కిలి పుణుకన్ గవుంగటనుఁ గిల్కులుపున్ బిగియించి యంతలోఁ
దెలియు నదేమొయనన్ మగుడఁ దివ్వఁగఁ బోవు నెఱుంగుఁ గ్రమ్మఱన్.

గీ. అరిగి యాచంద్రమునను నెయ్యంబెలర్పఁ । గౌఁగిలింపుచు గూర్మిమిగ దిసి తేనె
మోవి యానుచుఁ జెక్కిలి ముద్దువెట్టు । కొనుచు లోలోనఁ గన్నీళ్లు గ్రుక్కుకొనుచు.

వ. చనిచని యచ్చటి సొదనయట్లు మున్న వచ్చి యున్న శర్మిష్ఠం గాంచి.

క. మరుఁ జనతమి రేఁచఁగా దే । గ్గరి యంతటుమిగుఁ జెలఁగు కాఁకల చేనాం
డ్రాకులం గాఁగిటఁ జేర్చుచుఁ । బరికింపుచుఁ గల్లయనుచు బాయుచు మగుడన్.

క. కదియుచుఁ బాయుచుఁ గ్రమ్మఱఁ । గదియుచుఁ బాయుచును మిగుల గరకరితోఁ బూఁ
బ్రాదరింటిలో నిరింజని । వదలుచు దిగజాఱు జిలుఁగు వల్వలతోడన్.

చ. మునుపుగ నాలిగాడ్పు వడిముందరెటి గియు నాల్వనొప్ప క్రొ
న్ననల యరంగు పైవలరి నవ్వుచు వాతెఱలాని యానుచున్
దనియక క్రిందుమీఁదగుచుఁ దార్చి కవుంగిటఁ జేర్చుచున్ గడున్
బెనఁగిరి చిల్కతేజిదొరబీరము వాఱఁగ వారలిద్దఱున్.

క. ఈచందమునందగ వల । రాచపనుల్ దీర్చుకొనుచు రహి మీఱంగా
నాచెల్వయు రాజును మది । నీచెయ్వులు నిక్కమనుచు నెఱిఁగిరి తమిలోన్.

చ. చెలువుఁడు మిక్కిలిన్ దెలిఁ జెందక మున్న నెలంత యొక్క చే
వలువ చెఱంగు పట్టికొని వాపిరిఁ దక్కిన చేల చన్నులం
దలమచు మోముదమ్మి తనయక్కునఁ జేర్ప నెఱింగి ఱేఁడు వే
నడిదగఁ బట్టి నొత్తుటయు నవ్వుచుఁ జెన్నిటిఁ దేల్చె వింపులన్.

వ. ఇట్లు వలరాచకలయికల బలియికల సొలపు వలపులు గొలుపు తలంపుల నబ్బాలి యుండునుం జెల్వయు నలరుచున్నంత.

చ. చెలువలు మేల్తు కాంచి తమ వెంగట రాజును గాఁక యయ్యయో
నెలకొను కాఁకకోర్వక నేఁడెటు వోయెనో మించి కాయు వె
న్నెలవడదాఁకి పూఁబొదల నీడకు నేగెనొ మాపిచూపనో
కలు వల్లవించుచుఁ గన్గొనెనో కాఁగి నిక్రొవ్విరి తేనె మెట్టెనో.

క. మనమరిదిని మిప్పగిదిన్ । వనరంగాఁ దగునె వెత్తివారమె యకటా
పనిపూని తేనె వెదకం । జనవల దేయుంచు నాక్క జవరాలు వడిన్.

సీ. అతని చొప్పునఁ జను దేర నటకముఖ
వెదలి చని దెంప శర్త్త వెదకఁ దలఁచి
యున్న పూఁబోఁడి యలరి యయ్యెఁదఁ గాంచి
తమనెలంతుక యంచు నెంతయుఁ దలంచి.

క. ఒక్కతెవు నటకువత్తురె । యక్కట రేయెండలోన నడుగుం దెత్తుల్
పొక్కఁగఁ జిలుకలవిన్నం । జెక్కిలి గొట్టంగ నేమి సేయుదుఁ దల్లీ.

క. మింటి సికవేల్పు మిక్కిలి । కంటిసెకన్ నొచ్చి పుట్టు గానక సోఁకున్
వెటఁబడి మరుఁడు వాలుం । గంటీ రాఁదగునె యెంతగండమూ గడచెన్.

వ. అనుటయు నక్కొమ్మ యిట్లనియె.

క. అమ్మా విన్నెలివయ । ముద్దియఁగాను బుధమిన సముదలిన్పన్
దిమ్మరు యయాతియుడిగపుఁ । గొమ్మన్ మారాజు మరుఁడు గొల్పువిరాలిన్

క. బడలినఁగని మేమెల్లన్ । గడుఁజల్లులు చేసి యలసి కనుమోడ్చిన నై
క్కడికిన్ బోయెనా యడుగి । గుడసులుం బొందని టివాఁక నితెంచెనన్.

క. వినియక్కొమ్మ యుదాకిఁ । దన రాకయు నట్లు చెప్పి తలిరుంబోఁడీ
మనమిప్పౌవ వెదకుదమా । యనవని శర్త్త మతేచి యురుదెంచుటయున్.

చ. పలువనిజాకఁ జెట్టిదవారిబలె న్నెనకుఁదుంపక
పొంఁతుల నందఱన్నిదురపుచ్చి హాళాహాళిగాఁగ నొంచున
వ్వలపులరాజు గూర్ప నిటవచ్చి కెనంగినప్రేనఁగూడి యో
మెలఁతుక మార్తుచేఁదగిన మిన్న తిగొంటగ దమ్మ వేడుపుల్.

గీ. అనుడుఁ గన్నుల జాలించి యతివమీఁద । తేదొకయుక్క యప్పుడే పూని పల్కె
నారుఁబోఁడిఁ గనుఁగొని యయ్యయాతి । యుడిగపుఁ గొమ్మ పవ్వళుఁ బడఁతిఁ జూచి.

క. మొగముం బోలిన యంతనె । పగఁగొండల మీఁదఁ జాలఁ బదిలంబుగ నీ
తొగరాతామరులవునిలతి । మగువానిమఁ జెనకఁదరె మె మాబోఁటులకున్.

సీ. అనిన మోముర వంచి యయ్యలరుఁబోఁడి । తనదు పయ్యెద యొక్కింత తలఁగఁ జూచి
సిగ్గు చేనిండు వెంపొచ్చనిన్ని మెఱుపుఁ । బోలెఁ బూఁబోదసొచ్చె మైపొలుపు దనర.

గీ. ఇట్లు పొదచొచ్చి రాజుతో నెసక మెసఁగ । నగమరలు లేని వలపులననఁగి పెనఁగి
యలసి చాలించి మఱియు నయ్యలరుఁబోఁడి । చిట్టకంబులు సేయుచుఁ జెలఁగు నంత.

క. తెలఁపులు ఘుమకు తెంగద । వెలితేమి యులేక యింక వేం జేయఁదగున్
వెల్లతీవ తెసటించును । నెలఁతుకలెఱిఁగింప తేచి సెరవగు వేద్యన్.

ఉ. చెదరిన ముంగురుల్ నగవు చిందెడు మోములుఁ జిల్గుగందముల్
మెదవుల కెంపులున్ నుసుటఁ జెదిన కప్రము సొల్పుఁ జూపులున్
బెదరులు లేమిఁ గన్గొనల సంచిన జాజు లెంర్పుచుండఁ గాఁ,
బొదరిలు వెళ్ళి వచ్చెఁ లపుల్ దగ సంతసము రాచ పేల్పుతోన్.

లయగ్రాహి.

ఇప్పగిది వచ్చి చెలిజిప్పిలు తమిన్ దగిలి చెప్పఁదగు కోరికలు గప్పుకొనుచుండన్
గొప్పలగు పుప్పొడుల తప్పలను గ్రొన్ననల కుప్పలను జెన్నలరు నిప్పలను జాలన్
దెప్పరముగా నిడిన కప్పురపుఁ దినెన్ దగి యుప్పరము లైన విరిచప్పరములందున్
ముప్పిరిగొనం దనిపి నప్పువుల వింటి దొరనప్పుడు యయాతి తన చొప్పుగొని యాడెన్.

చ. నలపుల తేఁటు సేయు కొదవం బడకెంతయు రాజుమీఱిలో
నలుకుచుఁ జూడ వచ్చెనన నంతటఁ బుట్టుగు గట్టుమీఁదటన్
బలిసిదళిర్పఁ దామరల దేవర తోఁచిన తేఁడుఁ గొమ్మయున్
సొలపులతో డుతన్ నగుఁ జొచ్చిరి లోపలి కిద్ది త్రోవచేన్.

క. ఇవిరే యిభిపగలను చన్ । మది నెయ్యుఁ గక చాలఁ బోదలు మరుపోడుములన్
సదముదమగుచుండిరి య । మ్మునితయు రా తేఁడుఁ గూర్మి ముంచుకొనంగన్.

గీ. సరపితోడ నంత శర్మిష్ఠయందు య । యాతి గాంచె ద్రుహ్యునను నిఁబూరు
బూరు నై విగి పుడమిలో రాజులెల్లను । గొలువఁదమరు తండ్రిఁ గొలుతు రెపుడు.

వ. ఇట్లు యయాతి దేవయానయందు యదువును దుర్వసుండును నను వారి నిర్వురను శర్మిష్ఠయందు ద్రుహ్యుండును ననుండును బూరుండును నను వారి మువ్వురఁ గాంచి.

సీ. మును కొన్న బీతుతో మొనసి వేల్పుల తేఁడు తన సొమ్ములెల్లఁ జెప్పనము లిడఁగఁ
దమకుఁ గల్గిన యట్టి తమిఁ జూపి కిన్నరుల్ దండి పాటకుల చందమునఁ గొల్వఁ
జేరోలగంబున్నఁ జేర్చి కైపులతోడ నచ్చర పూఁబోఁడ్యులరుగు దేర
తముఁ గావు మనుచు సంద్రముల యావల నేలు నేలతే ల్లెల్లఁ గానికలు వనుప
యదువు తుర్వసుఁడును ద్రుహ్యుఁడల్ల పూరుఁ
డెప్పుడును నెంతేని కూర్మితో హెచ్చిపొదలి
నేమమగు రీవిఁ దనయానలో మెలంగఁ
గడిమితోడ యయాతి యిష్టుడమి నేలె.

సీ. ఈకబ్బపద్ధతి నెవ్వారు చదివిన విన్న వ్రాసిన నెన్నఁదగిన
విడిముడిచేఁబొంగి వెండియుఁ బైఁడియుఁ బ్రవ్విత ధనము గాఁగఁ దవిలి మేలొసఁగ
కొడుకులుఁ గోడండ్రుఁ గూఁతులు మనుమలు మునుమనుమండ్రు మేలిమగువ పిండు
పాఁడియుఁ బంటయుఁ బల్లకీలు గుఱ్ఱములు సొంపుగ్రామములు చాలఁగలిగి
ప్రొద్దుకల్యాణతోడను బుడమి మిన్న | బరిమనపరమైన యుక్తిచేఁ జెలఁగియూఁగి
పె ప్రవేల్పుల రాయని సాంప్రదాన | మనుచు పుణ్యమున తనరు సేమములనొప్పుచు.

చ. బని ప్రవేఁటలోఁ బోవని మైలని వేగ పఁబల్లుపూఁకఁ దై
దువయును చోఁపఁ గోఁ నెవ్వ దోలుచు నొప్పెడు రాయఁకోటి సా
ళువ్వఁ డిభరాము శాంతిఁ దప్పలోఁ గిడు మెచ్చియొసంగు మన్ననం
దవిలియనంబు తెల్గెలఁ జాటఁగఁ జేసిన గావజాపతి.

క. పెనఁకువ సయుందలు బనిమలఁ | గోనయామందనఁ గోరినట్టి కోటలానుబన్
మనుకతుబుశౌహ కూరిమి | గని సిరులొందదు నమినొసంగానంబును.

మణిగణనికరము.

కలువల చెలి నగకసగలిగిన య | బ్బలియుని బలుకుల పసఁదుకఁ బట్రా
త్రులరుల వలము రి ననుననగుచుఁ | బలువునఁ దగువిడ పతి తనప్రబలి.

గద్య. ఇది శ్రీమదన గోపాలమంత్రివర ప్రసాదలబ్ధ సారస్వత సుకవిజన హితవచో
వైభవ భావనామాత్య తనూభవ సౌజన్యవినయ ధుర్య పొన్నికంటి తెలగ
నార్య ప్రణీతంబైన యయాతిచరిత్రంబను నచ్చతెనుఁగుఁ గబ్బంబునందు సర్వం
బును బంచమాశ్వాసము.

సంపూర్ణము.